# నిజం చెపుతాం

Nijam Cheputham


తెలుగు దినపత్రిక




సూర్యాపేట | గురువారం | 09-04-2026 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 5 | సంచిక:142 | పేజీలు: 4 | వెల: రూ.1/-

## హైడ్రా పని తీరుకు జాతీయ ఖ్యాతి..

హైదరాబాద్‌లో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ, నాలాల పునరుద్ధరణ కోసం తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'హైడ్రా' (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) పనితీరు జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంటోంది. హైదరాబాద్ నగరంలో హైడ్రా చేపడుతున్న చర్యలను ఆదర్శంగా తీసుకుని, తమ నగరంలో వరదల నివారణకు వినియోగించుకోవాలని చెన్నై మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (సీఎండీఏ) ఆసక్తి చూపుతోంది.



### ఇరాన్‌లో పాలన
## మారింది

- ట్రూత్ సోషల్‌లో ట్రంప్ తాజా పోస్ట్.. ఇరాన్‌పై కీలక ప్రకటన
- ఇరాన్ ఇకపై యురేనియం శుద్ధి చేయదని వెల్లడి
- అణు ధూళిని తవ్వి తొలగించేందుకు ఇరాన్ కు సాయం చేచేస్తామని ప్రకటన

**ఇంటర్నెట్ డెస్క్,ఏప్రిల్08**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌లో అత్యంత ఫలవంతమైన రీతిలో పాలన మార్పు జరిగిందని, ఆ దేశంతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ అయిన 'ట్రూత్ సోషల్' వేదికగా ఆయన ఈ మేరకు ఒక పోస్ట్ చేశారు.



### ఐదో రోజూ కొనసాగిన
## బుల్ రన్

- లాభాల్లో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు
- దాదాపు 3000 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్
- అంతర్జాతీయ ఉద్రిక్తతలు తగ్గడం, ఆర్‌బీఐ నిర్ణయాలతో జోష్

**ఇంటర్నెట్ డెస్క్,ఏప్రిల్08**

దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఐదో రోజూ భారీ లాభాలతో దూసుకుపోయాయి. అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు తగ్గడం, దేశీయంగా స్థిరమైన విధాన నిర్ణయాలు వెలువడటంతో ఇన్వెస్టర్ల సెంటిమెంట్ బలపడింది. ఫలితంగా సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు బలమైన లాభాలను నమోదు చేశాయి.



### అదానీకి అమెరికా కోర్టులో
## ఊరట

- అదానీపై ఎస్ఈసీ కేసును కొట్టివేయాలన్న పిటిషన్‌పై విచారణకు యూఎస్ కోర్టు అంగీకారం
- అమెరికా చట్టాల పరిధిలోకి ఈ కేసు రాదని వాదిస్తున్న అదానీ తరఫు న్యాయవాదులు

**న్యూఢిల్లీ,ఏప్రిల్08,(నిజం చెపుతాం)**

ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీకి అమెరికా కోర్టులో కీలక ఊరట లభించింది. తమపై యూఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ (ఎస్ఈసీ) నమోదు చేసిన ఫ్రాడ్ కేసును కొట్టివేయాలని కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపేందుకు న్యూయార్క్‌లోని ఫెడరల్ కోర్టు అంగీకరించింది.

### బీఆర్ఎస్ హయాంలోనే
# రిజిస్ట్రేషన్, మ్యుటేషన్

**నాదర్‌గూల్ భూముల వ్యవహారంపై హరీశ్ రావుకు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కౌంటర్**

- హరీశ్ రావు చెబుతోన్న భూముల్లో 2022లోనే నిర్మాణాలు ప్రారంభమైనట్లు వెల్లడి
- ఇది ప్రభుత్వ భూమి అని కేసీఆర్ ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేయలేదన్న మంత్రి
- నాడు జరిగిన రిజిస్ట్రేషన్‌తో తమ ప్రభుత్వానికేం సంబంధం
- నాదర్‌గుల్ భూములను తమ ప్రభుత్వం హయాంలో కట్టబెట్టినట్లు ఆరోపణలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాద్,ఏప్రిల్08,(నిజం చెపుతాం)**

నాదర్‌గుల్‌లో భూములను 2014లోనే నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం మూడు సంస్థలకు అప్పగించిందని, వారి హయాంలోనే ఆ సంస్థల పేరిట రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ కూడా జరిగిందని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. నాడు జరిగిన రిజిస్ట్రేషన్‌తో తమ ప్రభుత్వానికేం సంబంధమని మండిపడ్డారు. నాదర్‌గుల్ భూములను తమ ప్రభుత్వం హయాంలో కట్టబెట్టినట్లు ఆరోపణలు చేయడాన్ని ఆయన ఖండించారు. హరీశ్ రావు చెబుతోన్న భూముల్లో 2022లోనే నిర్మాణాలు ప్రారంభమయ్యాయని అన్నారు. ఆ సమయంలో బీఆర్ఎస్ అధికారంలో ఉందని గుర్తు చేశారు. తమకు నాలా కన్వర్షన్ ఇవ్వలేదని భూములు పొందినవారు 2022లో సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేస్తే, నాటి కేసీఆర్ ప్రభుత్వం కనీసం కౌంటర్ దాఖలు చేయలేదని ఆరోపించారు. తమ ప్రభుత్వం వచ్చాక ఆ భూములు ప్రభుత్వానివేనని కౌంటర్ దాఖలు చేశామని వెల్లడించారు.

### అమెరికా, ఇరాన్ కాల్పుల విరమణపై
## స్పందించిన భారత్

**పశ్చిమాసియాలో శాంతి నెలకొంటుందని ఆశిస్తున్నట్లు వెల్లడి**

**న్యూఢిల్లీ,ఏప్రిల్08,(నిజం చెపుతాం)**




అమెరికా, ఇరాన్ దేశాల మధ్య రెండు వారాల పాటు కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన విషయం తెలిసిందే. దీనిపై భారత్ స్పందించింది. ఈ ఒప్పందాన్ని స్వాగతిస్తున్నట్లు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఇరుదేశాల నిర్ణయంతో పశ్చిమాసియాలో శాంతి నెలకొంటుందని ఆశిస్తున్నట్లు 'ఎక్స్' వేదికగా పేర్కొంది.

### భారీగా పెరిగిన
## బంగారం, వెండి ధరలు

- రూ.3,650 పెరిగిన 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం
- రూ.2,999 పెరిగిన 22 క్యారెట్ల పసిడి
- రూ.10 వేలకు పైగా పెరిగిన వెండి ధరలు

**హైదరాబాద్,ఏప్రిల్08,(నిజం చెపుతాం)**

బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గిపోవడం ఖరీదైన లోహాలపై ఒత్తిడిని తగ్గించింది. అమెరికా, ఇరాన్ దేశాలు రెండు వారాల పాటు యుద్ధ విరమణకు అంగీకరించిన విషయం తెలిసిందే. దీనితో బంగారం, వెండి అనూహ్యంగా పుంజుకున్నాయి. 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం రూ.3,650 పెరగగా, కిలో వెండి రూ.10 వేలకు పైగా పెరిగింది.



# వడ్డీ రేట్లు యథాతథం

**భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు వృద్ధికి ఆటంకం కలిగిస్తున్నాయన్న ఆర్బీఐ**

**న్యూఢిల్లీ,ఏప్రిల్08,(నిజం చెపుతాం)**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) వడ్డీ రేట్లకు సంబంధించి కీలక ప్రకటన చేసింది. వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగిస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన కమిటీ (ఎంపీసీ) నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా బుధవారం వెల్లడించారు.



### హర్మూజ్ ఓపెన్..
# కానీ షరతులు వర్తిస్తాయి!

- రెండు వారాల పాటు అన్ని నౌకలనూ అనుమతిస్తామన్న ఇరాన్
- అమెరికాతో కాల్పుల విరమణ ఒప్పందం ఫలితమే ఈ నిర్ణయం

**ఇంటర్నెట్ డెస్క్,ఏప్రిల్08**

అంతర్జాతీయ చమురు వాణిజ్యానికి గుండెకాయ వంటి హర్మూజ్ జలసంధిని తిరిగి తెరుస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. అయితే, ఈ మార్గంలో ప్రయాణించే నౌకలకు




షరతులు వర్తిస్తాయని స్పష్టం చేసింది. అమెరికా మధ్యవర్తిత్వంతో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందానికి అంగీకరించిన నేపథ్యంలో ఇరాన్ ఈ కీలక నిర్ణయం తీసుకుంది.

### హరీశ్ రావు బహిరంగ సభకు
# అనుమతుల రద్దు

- గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి వ్యతిరేకంగా రైతుల నిరసన
- రైతులకు మద్దతుగా రేపు హరీశ్ రావు బహిరంగ సభ
- సభకు తొలుత అనుమతి ఇచ్చి, తాజాగా రద్దు చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్,ఏప్రిల్08,(నిజం చెపుతాం)**

వనపర్తి జిల్లా రేవల్లి మండలంలో గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి వ్యతిరేకంగా గత 100 రోజులుగా సాగుతున్న రైతుల పోరాటం ఉద్రిక్తంగా మారింది. రైతులకు మద్దతుగా ఈ నెల 9న నిర్వహించాలనుకున్న హరీశ్‌రావు బహిరంగ సభకు ప్రభుత్వం అకస్మాత్తుగా అనుమతులు రద్దు చేయడం రాజకీయ దుమారానికి దారితీసింది. ప్రభుత్వం తొలుత అనుమతినిచ్చి, సభకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాక వెనక్కి తగ్గడంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత సింగిరెడ్డి



నిరంజన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతుకను నొక్కేయాలని చూడటం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు విధించినా, తాము వెనక్కి తగ్గేది లేదని, హైకోర్టును ఆశ్రయించి సభకు అనుమతులు తెచ్చుకుంటామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీకి ఉద్యమాలు, కేసులు కొత్త కాదని... బెదిరింపులకు భయపడి ఉంటే తెలంగాణ వచ్చేదే కాదని నిరంజన్ రెడ్డి వ్యాఖ్యానించారు. రైతాంగ ప్రయోజనాల కోసం తమ పోరాటం కొనసాగుతుందని, ఈ నెల 9న హరీశ్‌రావు సభను జరిపి తీరుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

### కేసీఆర్, హరీశ్ పిటిషన్లు.. పీసీ ఘోష్ కమిషన్ పై
# తీర్పు వాయిదా వేసిన హైకోర్టు

- కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్ వేసిన ప్రభుత్వం
- కమిషన్‌పై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ కేసీఆర్, హరీశ్ పిటిషన్లు
- ఈ నెల 22కి తీర్పును వాయిదా వేసిన హైకోర్టు

**హైదరాబాద్,ఏప్రిల్08,(నిజం చెపుతాం)**

తెలంగాణ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారిన కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకల కేసును విచారించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యంపై ఉత్కంఠ కొనసాగుతోంది. కమిషన్ భవితవ్యం ఏమిటన్నది తేల్చేందుకు సర్వోన్నత న్యాయస్థానం మరికొంత సమయం తీసుకుంది. ఈ వ్యవహారంపై వాదనలు విన్న చీఫ్ జస్టిస్ ధర్మాసనం, తుది తీర్పును ఈ నెల 22వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు




ప్రకటించింది. ఈ వివాదం 2024 మార్చిలో ప్రభుత్వం విడుదల చేసిన జీవో నంబర్ 6తో మొదలైంది.

## మున్సిపల్ వార్డుల పునర్విభజన గడువు పెంపు

**2027 జనగణన పనులతో సిబ్బంది బిజీగా ఉండటమే ఆలస్యానికి కారణం**

**అమరావతి,ఏప్రిల్08,(నిజం చెపుతాం)**

ఆంధ్రప్రదేశ్‌లోని మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో వార్డుల పునర్విభజన ప్రక్రియకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ప్రక్రియ పూర్తి చేయడానికి నిర్దేశించిన గడువును పొడిగిస్తూ మున్సిపల్ పరిపాలన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.



# సూరంపల్లి గ్రామంలో సిసి రోడ్లకు మహర్దశ.

**- సీసీ రోడ్ల నిర్మాణాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీదుబ్బాక ఇన్చార్జ్ చెరుకుశ్రీనివాస్ రెడ్డి.**

**- గ్రామ సర్పంచ్ స్వప్న స్వామి గ్రామంలో ఉన్న పెండింగ్ పనులను పూర్తిచేయాలని విజ్ఞప్తి.**



దుబ్బాక ఇంచార్జ్ 8 ( నిజం చెపుతాం )దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామంలో,దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పర్యటన సందర్భంగా, సర్పంచ్ గంగాధరి స్వప్న స్వామి ఆధ్వర్యంలో,సీసీ రోడ్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ పనులకు వీ+చీ=జు+ూ ద్వారా రూ.5 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు.సీసీ రోడ్ పూర్తి అనంతరం గ్రామంలో,పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలని గంగాధరి స్వప్న స్వామి కోరగా, అవసరమైన వివరాలు అందించాలని చెరుకు శ్రీనివాస్ రెడ్డి సూచించారు. గ్రామ అభివృద్ధికి అన్నివిధాలా సహకరిస్తానని ఆయన హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ తాటి సాయి, వార్డ్ సభ్యులు కెంబసారి మల్లేష్, బొల్లం సత్తవ్వ, బొల్లం రాజేష్, దోమల ప్రమీల, ముత్యాల నర్సవ్వ, గంగాధరి దుర్గయ్యతో పాటు ఆత్మ కమిటీ, మార్కెట్ కమిటీ ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 10 లక్షల సిసి రోడ్లను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ చీటకోరు సంపత్

జనగాం జిల్లా ఏప్రిల్8 (నిజాం చెపుతాం):లింగాల గణపురం మండలంలోని సిరిపురం గ్రామంలో స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ప్రదాత ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ కింద 10 లక్షల సిసి రోడ్లను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ చీటకోరు సంపత్ సిరిపురంలోని మూడో వార్డులో మూటకూర్ కిష్టయ్య ఇంటి నుండి కంతి మహేందర్ వరకు మరియు కొత్త ఐలయ్య ఇంటి నుండి కుమ్మరాజుల కిష్టయ్య ఇంటి వరకు మరియు రెండవ వార్డ్ లోని వడ్డెర కాలనీలలో బొంత స్వామి ఇంటి నుండి కొమ్మరాజుల గురువయ్య ఇంటి వరకు మరియు 8 వ



వార్డులో గంపల పరుశరాములు ఇంటి నుండి చిటకూరు మల్లేశం ఇంటి వరకు సీసీ రోడ్లను పోయడం జరిగింది. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని ఇంకా మరిన్ని నిధులు ఎమ్మెల్యే సహకారంతో తీసుకువచ్చి మిగతా రోడ్లను కూడా పూర్తి చేస్తానని తెలియజేశారు, వారితోపాటు ఉపసర్పంచ్ బస్వాగని లలిత, గ్రామ శాఖ అధ్యక్షులు ఎండి రహీం, వార్డు సభ్యులు, కాలే వెంకటేష్, బసవని విట్టల్, కంతి భాగ్య, కొండ వాణిశ్రీ, జిల్లా కాంగ్రెస్ నాయకులు, బస్వాగాని అనిల్ గౌడ్, మాజీ సర్పంచ్ బస్వగాని ఉపేందర్ గౌడ్, వేముల కృష్ణా రెడ్డి, బర్ల బీరయ్య, కిసారరంగారెడ్డి, శివి శేఖర్, మూటకోరు శ్రీను, బంద్రు జెన్నయ్య, సీత అనిల్ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నరు

# అంబేద్కర్ జయంతి ఉత్సవాలను విజయవంతం చెయండి :ఉత్సవ కమిటి పిలుపు.

జనగాం జిల్లా ఏప్రిల్ 8(నిజాం చెపుతూశీ):జనగామ జిల్లా కేంద్రంలో ఈ నెల 11 నుండి 14 వరకు నిర్వహించనున్న మహనీయుల జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా ఉత్సవ కమిటీ అధ్యక్షులు గద్దల కిషోర్ పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని విజయ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఉత్సవాల వివరాలను వెల్లడించారు.ఉత్సవాల షెడ్యూల్ ఇలా ఉన్నాయి

:ఏప్రిల్ 11: మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు.

ఏప్రిల్ 12: పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహణ.

ఏప్రిల్ 13: సాయంత్రం అత్యంత ప్రతిష్టాత్మకంగా 'అంబేద్కర్ జ్ఞాన యాత్ర'.ఏప్రిల్ 14: ప్రభుత్వం మరియు ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో అధికారికంగా అంబేద్కర్ జయంతి ఉత్సవ సభ.ఈ సందర్భంగా గద్దల కిషోర్ మాట్లాడుతూ.. జ్ఞాన యాత్రకు



అంబేద్కర్‌వాదులు, అన్ని వర్గాల ప్రజలు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఐక్యత స్ఫూర్తితో నిర్వహించే ఈ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీంపూర్, తాంసి అటవి ప్రాంతాల్లో పులి కదలికలు

ఇచ్చోడా, ఏప్రిల్ 8 2026 (నిజం చెపుతాం ప్రతినిధి)మహారాష్ట్ర తిప్పేశ్వర్ నుంచి వచ్చిన మగపులి 6 నెలలు గా బీంపూర్, తాంసి ఆటవి ప్రాంతాల్లో స్థిరపడింది, పెన్ గంగ నది దాటి వచ్చిన పులి కదలికలను 14 కెమెరాలు రెండు బృందాలతో పర్యవేక్షిస్తున్నట్టు జిల్లా అటవి అధికారి, డి ఎఫ్ ఓ ప్రశాంత్ పాటిల్ నిజం న్యూస్ కి తెలిపారు, ఇప్పటికే ఐదు పశువులను వేటాడటంతో రైతులకు పరిహారం అందించారు, మరో రెండు పులులు కూడా సంచరిస్తూండటంతో సాయంత్రం అడవిలోకి వెళ్ళవద్దని అధికారులు హేచ్చరించారు.



# నేరడిగొండ లో విశ్వ ఆరోగ్య దినోత్సవం

నేరడిగొండ, ఏప్రిల్ 8 2026 (నిజం చెపుతాం ప్రతినిధి)విశ్వ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నేరడిగొండ మండలం వడూర్ గ్రామం లో మంగళవారం ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు, హెచ్ ఈ ఓ రవీందర్, ఆరోగ్య సహాయకుడు జగదీష్ రెడ్డి గ్రామ ప్రజలకు ఆరోగ్యం పై అవగాహన కల్పిస్తూ, పరిశుభ్రత, పోషకాహారం, వ్యాధి నిరోధక చర్యలప్రాముఖ్యతను వివరించారు, ఈ కార్యక్రమం లో సర్పంచ్ శ్రీకాంత్, ఉప సర్పంచ్ మమత, ఎమ్ ఎల్ హెచ్ పి మౌనిక, ఏ ఎన్ ఎమ్ సంగీత పాల్గొన్నారు.



# ఈనెల 10న ఆదివాసి సాంస్కృతిక ఆత్మీయ సమ్మేళనం

**- కోయ ఇలవేల్పుల చరిత్ర పుస్తకావిష్కరణ**

**- హాజరుకానున్న రాష్ట్ర మంత్రి సీతక్క**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ, భద్రాచలం ఏప్రిల్ 8 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన భవన్ లో ఏప్రిల్ 10 (శుక్రవారం) ఆదివాసీ సాంస్కృతిక ఆత్మీయ సమ్మేళనం, కోయ ఇలవేల్పుల చరిత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆదివాసీ సంఘాల ఐక్యవేదిక ఒక ప్రకటనలో తెలిపింది.ఈ వేడుకకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని వెల్లడించారు. వీరితో పాటు పలువురు శాసనసభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా ఉన్నతాధికారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు, ఆదివాసి పెద్దలు తదితరులు పాల్గొంటున్నందున ఆదివాసి గిరిజన సంఘాల ప్రతినిధులు మరియు ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరుతున్నారు.




# మనబడి కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలలకు భరోసా

**విద్యాభివృద్ధికి సర్పంచ్ రంజిత్ కుమార్ కట్టుబాటు**

సింగరేణి ఏప్రిల్ 8 (నిజం న్యూస్):సింగరేణి మండలం గాదెపాడు గ్రామపంచాయతీ పరిధిలోని తండా ప్రాథమిక పాఠశాలలో మనబడి--మన ప్రణాళిక కార్యక్రమం విద్యా సంఘం అధ్యక్షురాలు బానోతు లావణ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఎంతో ప్రయోజనకరమని పేర్కొన్నారు. విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు.రాబోయే విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఉదయం అల్పాహారం, సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం, సాయంత్రం తినుబండారాలు అందించనున్నట్లు తెలిపారు. వారానికి మూడు రోజులు రాగి జావా, కోడిగుడ్లు కూడా అందించనున్నట్లు చెప్పారు. అదనంగా విద్యార్థుల అవసరాల కోసం 21 రకాల వస్తువులతో ప్రత్యేక కిట్‌ను అందించనున్నట్లు వివరించారు. మాట్లాడుతూ విద్యకు ప్రాధాన్యత ఇస్తే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఒక విద్యార్థి ఉన్నత స్థాయికి చేరితే కుటుంబంతో పాటు గ్రామం, మండలం, జిల్లా అభివృద్ధి చెందుతాయని అన్నారు. రాబోయే విద్యా సంవత్సరంలో పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, పెన్సిళ్లు తదితర అవసరమైన సామగ్రితో విద్యార్థులకు కిట్ అందించనున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, ఆశా కార్యకర్తలు, మహిళలు, తల్లిదండ్రులు, యువకులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ విధులను నిర్వర్తించే అధికారులు,సిబ్బంది వేసవికాలంలో తగిన జాగ్రత్తలు పాటించాలి





**- కొత్తగూడెం ట్రాఫిక్ సిబ్బందికి సమ్మర్ కిట్లను అందజేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, కొత్తగూడెం ఏప్రిల్ 08 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎండాకాలంలో ట్రాఫిక్ విధులను నిర్వర్తించే ట్రాఫిక్ సిబ్బంది ఎండ వేడిమి నుండి సరైన జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు.ఎస్పీ కార్యాలయంలో కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించేఅధికారులు, సిబ్బందికి ఎస్పీ రోహిత్ రాజు సమ్మర్ కిట్లను పంపిణీ చేశారు.ఒక రౌండ్ టోపీ, కళ్ళజోడు,ఒక వాటర్ బాటిల్,30 ా=ూ ప్యాకెట్లు,60 మాస్క్ లు కలిగిన కిట్లను ఎస్పీ అందజేశారు.ముందుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బంది ప్రతి ఒక్కరి పనితీరు గురించి ఎస్పీ స్వయంగా అడిగితెలుసుకున్నారు. గురించి ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా రోడ్లపై విధులు నిర్వర్తించేటప్పుడు తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకునే విధంగా ఈ కిట్లను అందజేయడం జరిగిందని ఎస్పీ తెలియజేశారు. విధుల పరంగానైనా,వ్యక్తిగతంగానైనా ఎలాంటి సమస్యలు తలెత్తినా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఎండ వేడిమి నుండి ఎప్పటికప్పుడు తమను తాము సంరక్షించుకోవాలంటే ఎక్కువగా నీళ్లు త్రాగాలని సూచించారు.ట్రాఫిక్ రూల్స్ పై నిత్యం ప్రజలకు అవగాహన కల్పిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకై భాద్యతగా విధులు నిర్వరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ,ఎస్పి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,ట్రాఫిక్ ఎస్సై ప్రవీణ్,సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యకు ప్రాధాన్యతే గ్రామాభివృద్ధి మార్గం



**-- సర్పంచ్ రంజిత్ కుమార్**

సింగరేణి ఏప్రిల్ 8 (నిజం న్యూస్):

సింగరేణి మండలం గాదెపాడు గ్రామపంచాయతీ పరిధిలోని తండా ప్రాథమిక పాఠశాలలో 'మనబడి--మన ప్రణాళిక' కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా నిర్వహించబడింది. విద్యా సంఘం అధ్యక్షురాలు బానోతు లావణ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యే లక్ష్యం: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం మరియు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని సర్పంచ్ రంజిత్ కుమార్ పేర్కొన్నారు.

పౌష్టికాహార ప్రణాళిక: రాబోయే విద్యా సంవత్సరం నుండి విద్యార్థుల ఆరోగ్యం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా:

ఉదయం అల్పాహారం, సాయంత్రం తినుబండారాలు.

మధ్యాహ్న భోజనంలో సన్నబియ్యం.

వారానికి మూడు రోజులు రాగి జావా మరియు కోడిగుడ్లు.

విద్యార్థులకు ప్రత్యేక కిట్: విద్యార్థుల అవసరాల కోసం 21 రకాల వస్తువులతో కూడిన ప్రత్యేక కిట్‌ను అందించనున్నట్లు సర్పంచ్ వివరించారు. ఇందులో పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, పెన్సిళ్లు వంటి అవసరమైన సామగ్రి ఉంటుంది.

సర్పంచ్ సందేశం:

"ఒక విద్యార్థి ఉన్నత స్థాయికి చేరితే, ఆ కుటుంబంతో పాటు గ్రామం, మండలం మరియు జిల్లా కూడా అభివృద్ధి చెందుతాయి. విద్యకు ప్రాధాన్యత ఇచ్చినప్పుడే నిజమైన గ్రామాభివృద్ధి సాధ్యమవుతుంది. విద్యార్థులు ఈ సదుపాయాలను వినియోగించుకుని శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి."

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు, ఆశా కార్యకర్తలు, మహిళలు, తల్లిదండ్రులు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎండ తీవ్రతతో వ్యక్తి కుప్పకూలిన ఘటన

**-- గాదేపాడు వద్ద ఆందోళన**

సింగరేణి ఏప్రిల్ 8 (నిజం న్యూస్):గాదేపాడు గ్రామానికి చెందిన వాంకుడోత్ బొజ్జ గారు ఈరోజు మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో గాదేపాడు నుంచి క్రాస్ రోడ్ వైపు వెళుతుండగా మార్గమధ్యలో ఎండ తీవ్రత కారణంగా కళ్లుచెదిరి గిద్దవారి గూడెం బ్రిడ్జి సమీపంలో ఆర్ అండ్ బి రోడ్డుపై కుప్పకూలిన ఘటన చోటుచేసుకుంది.

స్థానికుల సమాచారం ప్రకారం, అదే సమయంలో ఎదురుగా గొర్లు వస్తుండగా ఆయన అకస్మాత్తుగా కిందపడిపోయారని తెలిపారు. ఈ ఘటనతో అక్కడ కొంతసేపు ఉద్రిక్తత నెలకొంది. వెంటనే స్పందించిన స్థానికులు ఆయనకు సహాయం అందించి, పరిస్థితిని గమనిస్తూ తగిన చర్యలు చేపట్టారు. ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామ పెద్దలు సూచిస్తున్నారు.

ప్రజలకు సూచనలు:

అత్యవసరమైతే తప్ప మధ్యాహ్న వేళ బయటకు వెళ్లకూడదు

తగినంత నీరు తీసుకోవాలి

తలపై కప్పు లేదా రక్షణ తీసుకోవాలి



ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# హైడ్రా పనితీరుకు జాతీయ ఖ్యాతి.. చెన్నైలోనూ అమలుకు సీఎండీఏ ఆసక్తి

హైదరాబాద్‌లో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ, నాలాల పునరుద్ధరణ కోసం తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'హైడ్రా' (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) పనితీరు జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంటోంది. హైదరాబాద్ నగరంలో హైడ్రా చేపడుతున్న చర్యలను ఆదర్శంగా తీసుకుని, తమ నగరంలో వరదల నివారణకు వినియోగించుకోవాలని చెన్నై మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (సీఎండీఏ) ఆసక్తి చూపుతోంది. ఈ మేరకు సీఎండీఏ ఉన్నతాధికారుల బృందం ఒకటి హైదరాబాద్‌లో పర్యటించి, హైడ్రా కార్యకలాపాలను అధ్యయనం చేసింది.ఈ ప్రశంసలకు తగ్గట్టుగానే హైడ్రా తన దూకుడును కొనసాగిస్తూ నగరంలో మరో భారీ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేసింది. శేరిలింగంపల్లి మండలం ఖానామెట్‌లో రూ.1,200 కోట్ల విలువైన 8 ఎకరాల ప్రభుత్వ భూమిని మంగళవారం కబ్జాదారుల చెర నుంచి విడిపించింది.

## రైతు హక్కుల సాధన కోసం భూ సదస్సు -- భారీగా పాల్గొనాలి

సింగరేణి ఏప్రిల్ 8 (నిజం న్యూస్):సీతారామ ప్రాజెక్టు నీటిని సింగరేణి మండలానికి అందించాలనే డిమాండ్‌తో పాటు, ప్రాజెక్టు కాలువల నిర్మాణం కోసం భూములు కోల్పోయిన రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ఎకరానికి రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం (ఎ×ఖూ) సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో భూ సదస్సు నిర్వహించబడుతుంది.ఈ సదస్సు రేపు (09-04-2026) మధ్యాహ్నం 1 గంటకు చీమలపాడు సెంటర్‌లో జరుగును.ఈ కార్యక్రమంలో రైతుల సమస్యలు, హక్కులు, పరిహారం అంశాలపై చర్చించబడుతుంది. కావున సింగరేణి మండల పరిధిలోని రైతు సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు.

## 108 వాహనాన్ని తనిఖీ చేసిన హెల్త్ సర్వీస్ ఆడిట్ అధికారి కిషోర్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,మణుగూరు, ఏప్రిల్ 08(నిజం చెపుతాం): మణుగూరు మండల కేంద్రంలో గ్రామ గ్రామానికి సేవలందిస్తున్న 108 వాహనాన్ని జీవీకే గ్రీన్ హెల్త్ సర్వీస్ ఆడిట్ అధికారి కిషోర్, భద్రాచలం డివిజన్ ఎమర్జెన్సీ మేనేజ్మెంట్ ఎగ్జిక్యూటివ్ మేనేజర్ మనోహర్ తో కలిసి 108 వాహనాన్ని ఆయన క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం 108 వాహనంలో ఉండే పరికరాలు, మందుల లభ్యత,బీపి అపరేటర్,ఆక్సిజన్, నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఈఎంటి, పైలెట్లు నిత్యం 108 వాహనానికి అందుబాటులో ఉండే వచ్చిన ఎమర్జెన్సీ కాలనీ లిఫ్ట్ చేసి అతి త్వరలోనే రోగులను ప్రభుత్వ హాస్పటల్ కి చేరవేర్చే విధంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో 108 ఈఎంటి మురళి, పైలెట్ రమేష్ బాబు పాల్గొన్నారు.

## సంస్థ పట్ల నిబద్ధతతో బాధ్యతాయుతంగా పనిచేయాలి

**- డీజీఎం (పర్సనల్) ఎస్. రమేష్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ, మణుగూరు, ఏప్రిల్ 08 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సంస్థ పట్ల నిబద్ధతతో బాధ్యతాయుతంగా పనిచేస్తూ ఉద్యోగుల సంక్షేమాన్ని మెరుగుపరచాలని డీజీఎం (పర్సనల్) ఎస్. రమేష్ సూచించారు. బుధవారం జనరల్ మేనేజర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆయన అధ్యక్షతన ఏరియా పర్సనల్ డిపార్ట్‌మెంట్‌లకు సంబంధించిన సంక్షేమ అధికారులు, పి.ఓ.ఏలు మరియు మినిస్ట్రియల్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా 2022 నుండి 2025 సంవత్సరాల వరకు గైర్హాజరు అయిన కార్మికులపై జారీ చేసిన చార్జిషీట్లు, వాటి విచారణల పురోగతిని సమీక్షించారు. చార్జిషీట్ పొందిన ఉద్యోగులపై ఎంక్వైరీలను వేగవంతంగా పూర్తి చేయాలని ఎంక్వైరీ అధికారులకు ఆదేశించారు. 2025లో 100 మస్టర్ల కంటే తక్కువ హాజరైన ఉద్యోగులపై తీసుకున్న చర్యలు, కౌన్సెలింగ్ మరియు పరిశీలన కాలానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.ప్రతి నెల 5వ తేదీ లోపు గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సెలింగ్ నిర్వహించి అవగాహన కల్పించాలని సూచించారు. కారుణ్య నియామకాలు, క్లెయిమ్‌ల పూర్తి ప్రక్రియలను సకాలంలో ముగించాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఆర్టీఐ సమాచారం సమయానికి పిఐఓలకు అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.

సింగరేణి ఉద్యోగులకు వివిధ బ్యాంకుల్లో కార్పొరేట్ సాలరీ అకౌంట్లు తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. ఉద్యోగుల పదవీ విరమణ బెనిఫిట్స్, పెన్షన్, గ్రాట్యుటీ, సిఎంపిఎఫ్ తదితర క్లెయిమ్‌లను వేగంగా క్లియర్ చేయాలని సూచించారు. క్వార్టర్స్ డిజిటలైజేషన్, పెన్షన్ హోల్డర్ల రీవైజ్డ్ పిపిఓల జారీ ప్రక్రియపై కూడా దృష్టి పెట్టాలని తెలిపారు.

సిఎంపిఎఫ్ పోర్టల్, ఎంప్లాయి పర్సనల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ వినియోగంపై ఉద్యోగుల్లో అవగాహన పెంచాలని సూచించారు. మాజీ ఉద్యోగులు పెన్షన్ రినివల్ కోసం మీసేవ సెంటర్లను వినియోగించుకోవాలని తెలిపారు. కొత్తగా నియమితులైన ఉద్యోగులకు సిఎంపిఎఫ్ కేటాయింపును త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.సంక్షేమ విభాగం అత్యంత బాధ్యతాయుతమైనదని, అధికారులు పారదర్శకంగా మరియు నిబద్ధతతో సేవలు అందించాలని డీజీఎం రమేష్ స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో పర్సనల్ మేనేజర్ ఎల్. తిరుపతి, సీనియర్ పర్సనల్ అధికారులు, సంక్షేమ అధికారులు మరియు వివిధ విభాగాల మినిస్ట్రియల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉసిరికాయలపల్లి కోట మైసమ్మ ఆలయంలో టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ -- మూడో రోజు విజయవంతం



సింగరేణి ఏప్రిల్ 7 (నిజం న్యూస్):సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి కోట మైసమ్మ ఆలయ ప్రాంగణంలో వైరా--ఇల్లందు నియోజకవర్గ స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా కొనసాగుతోంది. పర్స పట్టాభి రామారావు ఆశీస్సులతో, శ్రీ గణేష్ అడ్వాన్స్ డెంటల్ కేర్ ఆసుపత్రి యజమాని డాక్టర్ బాలసాని వినయ్ గౌడ్ సౌజన్యంతో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ విజయవంతంగా మూడో రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా డాక్టర్ బాలసాని వినయ్ గౌడ్ మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న యువతలోని క్రీడా ప్రతిభను వెలికితీయడానికి, గ్రామ స్థాయిలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడానికి ఇటువంటి పోటీలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. క్రీడల ద్వారా సమయపాలన, జట్టు సమన్వయం, క్రమశిక్షణ, కలిసికట్టుగా పని చేసి విజయాన్ని సాధించే నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. యువత క్రీడలతో పాటు విద్య మరియు సామాజిక బాధ్యతలపై కూడా దృష్టి పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో లలిత కళామందిర్ ప్రొప్రైటర్ సుదర్శన్ గౌడ్, సర్పంచులు, ఉప సర్పంచులు, గ్రామ పెద్దలు, జట్టు సభ్యులు, క్రీడాకారులు మరియు క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచనలు




సింగరేణి ఏప్రిల్ 8(నిజం న్యూస్):సింగరేణి మండలం పరిధిలోని రావోజీ తండా గ్రామపంచాయతీలో ఇందిరమ్మ పథకం కింద ఇల్లు మంజూరు పొందిన మరియు స్లాబ్ పనులు పూర్తిచేసుకున్న లబ్ధిదారుల ఇళ్లను స్థానిక ప్రజాప్రతినిధులు సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన తాజా నిబంధనలను లబ్ధిదారులకు వివరించారు.ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పూర్తి బిల్లు పొందాలంటే ఇళ్లకు బయట ప్లాస్టరింగ్, బయట వైట్ కలర్ పూత, మెయిన్ డోర్ మరియు కిటికీలు తప్పనిసరిగా అమర్చాల్సి ఉంటుందని తెలిపారు. ఈ పనులను త్వరితగతిన, ముఖ్యంగా ఒకటి రెండు రోజుల్లో పూర్తి చేయాలని లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గారు, పంచాయతీ కార్యదర్శి మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ లో జిల్లా ఎమ్మెల్యేలు , ఎంపీలు...



భద్రాచలం ఏప్రిల్ 8(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:కలెక్టర్ కార్యాలయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ , కేంద్ర ప్రభుత్వ పథకాలపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాద్రి జిల్లా ఎమ్మెల్యేలు కొత్తగూడెం ఎమ్మెల్యే భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు,పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ,కొత్తగూడెం ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు,ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రాంసహాయం. రఘురాం రెడ్డి,మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ అంకిత్, పాల్గొన్నారు.భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,మాట్లాడుతూ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలకు కేంద్ర ప్రభుత్వ పథకాలను అందజేయాలని ఉద్దేశంతో,దిశ కమిటీఏర్పాటు చేయడం జరిగింది. గ్రామీణ ప్రాంతలు అభివృద్ధి కొరకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.జిల్లాని అభివృద్ధి పథంలో నడిపే విధంగా సహకరించాలని ప్రజా ప్రతినిధులు,అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల విశ్వనాథపల్లిలో ఘనంగా స్కూల్ డే వేడుకలు



సింగరేణి ఏప్రిల్ 8(నిజం న్యూస్):సింగరేణి మండలం విశ్వనాథపల్లి ప్రాథమిక పాఠశాలలో స్కూల్ డే వేడుకలు మరియు ఐదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ భూక్య రాంకోటి రాథోడ్ గారు అధ్యక్షత వహించారు.

ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి (వీజూా) శ్రీ జయరాజు గారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, గ్రామంలోని ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలోనే చేరేలా గ్రామ సర్పంచ్, పాఠశాల కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు కృషి చేయాలని సూచించారు.

అదేవిధంగా రాబోయే విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ప్రభుత్వం 21 రకాల వస్తువులతో కూడిన విద్యా కిట్ అందజేస్తుందని, పాఠశాలల్లో అల్పాహారం సదుపాయం కూడా కల్పించబడుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో విశ్వనాథపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీ ఇస్లావత్ రాజు గారు, కోమట్ల గూడెం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి శారద గారు,గ్రాూా విశ్వనాథపల్లి ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పద్మ గారు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శ్రీమతి మమత గారు, పంచాయతీ సెక్రెటరీ నాగలక్ష్మి గారు, ు+ఃఖీ సింగరేణి మండల అధ్యక్షుడు అజ్మీరా వీరు నాయక్ గారు పాల్గొన్నారు.

ఇతర ఉపాధ్యాయులు బాసు, బాబు, నాగయ్య, రవి, లక్ష్మి, కమలతో పాటు వీ=జ ఇన్‌చార్జ్ లావుడ్యా లక్ష్మణ్, జ౯ాలు పరమేష్, కిషోర్ తదితరులు హాజరయ్యారు.

విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## మళ్లీ ఊపందుకున్న రియల్ ఎస్టేట్ వ్యాపారం

- గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ 1/70 లో అక్రమ వెంచర్లు
- ప్లాట్ ఫర్ సేల్ బోర్డుతో అమాయకులకు ఎరా
- చుంచుపల్లి తండాలో పట్టించుకోని అధికారులు
- వెంచర్లలో ముగ్గులు పోసిన ప్లాట్లు కొంటె తప్పవు తిప్పలు
- ప్లాట్లు కొనుగోలు చేసిన అమ్మిన పంచాయరాజ్ చట్టం 2018 ప్రకారం శిక్ష అర్హులు
- అనుమతులు లేని వెంచర్లు కొంటె జేబులు ఖాళీ
- రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరు అనుమతులు మాత్రం నిల్






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి చుంచుపల్లి ఏప్రిల్ 08(నిజం చెపుతాం ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం చుంచుపల్లి తండ గ్రామపంచాయతీలో అక్రమ వెంచర్లు వేసి అమాయకుల జేబులు కాళీ చేస్తున్నారు. చుంచుపల్లి మండలంలో అనేక అక్రమ వెంచర్లు అక్రమ నిర్మాణాలు ఊపొందుకున్నాయి . అధికారులు స్పందించి ఎటువంటి కొనుగోలు చేయవద్దని పంచాయతీరాజ్ 2018 ప్రకారం శిక్ష అర్హులు అవుతారని ప్లెక్సీలు ఏర్పాటు చేసిన పంచాయతీ సిబ్బంది. కానీ ఫ్లెక్సీ ఎక్కడ ఇప్పుడు ఉండదు. అధికారులతో మాకేంటి మాకు నచ్చింది మేము చేసుకుంటాం అన్న రీతిలో చెలరేగిపోతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు. ఇంతతంగం జరుగుతున్న అధికారులకు తెలవకుండా ఉంటుందా అని సందేహం వెలిబుచ్చుతున్న ప్రజలు. పంచాయతీ అధికారులు పెట్టిన ఫ్లెక్సీలను తీసివేసి మరల రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని కొనసాగిస్తున్న వ్యాపారులు. వెంచర్లలో ప్లాట్లుగా విభజించి అమాయకులకు ప్లాట్లు అంటగడుతున్న ఒక అధికార కూడా కన్నెత్తి చూడకపోవడం చూస్తుంటే ఇదంతా అధికారుల కనుసన్నంలోనే జరుగుతుందా అనే సందేహం కలుగుతోంది.వ్యవసాయ భూములలో ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా పంట పొలాలను. చదును చేసి ప్లాట్లుగా మార్చి రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు. చుంచుపల్లి తండా గ్రామపంచాయతీ పరిధిలో గతంలో కొత్తగూడెం ఎమ్మెల్యేగా జలగం వెంకట్రావు ఉన్నప్పుడు ఐటిఐ భవన నిర్మాణం జరిగింది. దానికి సంబంధించినా ప్రభుత్వ స్థలాన్ని కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేశారని ఆరోపణలు ఉన్నాయి. గిరిజన ప్రాంతంలో కొనుగోలు చేసిన వారే అనేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి అందరూ గమనిస్తూనే ఉన్నారు. గిరిజనులే రియల్ ఎస్టేట్ వ్యాపారాలు కొనసాగిస్తూ గిరిజన చట్టాలకు తూట్లు పొడుస్తూవ్యాపారాలు కొనసాగిస్తున్నారు. చుంచుపల్లి మండలంలో ఎక్కడ చూసినా భూతగాదాలతో నిత్యము పోలీస్ స్టేషన్లో చుట్టూ తిరుగుతూనే ఉంటారు దానికి కారణం ఇటువంటి రియల్ ఎస్టేట్ వ్యాపారాలు. ఎవరికి నచ్చిన తీరుగా వాళ్ల ప్లాట్లుగా చేసి అమ్ముకుంటారు. తర్వాత కొన్నవాళ్లు అనేక ఇబ్బందులు పడుతున్న సందర్భాలు ఎన్నో ఈ మండలంలో జరుగుతున్నాయి. అమాయక ప్రజలను మోసం చేస్తూ అనుమతులు లేని వెంచర్లు వేస్తున్న వ్యాపారస్తులపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు. ఫ్లాట్లు కొనడానికి ఎన్నో మాయమాటలు చెప్పి అమాయకులకు అమ్మిన తర్వాత కొన్నవారికి పట్టపగలే చుక్కలు చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అధికారులు ఈ అక్రమ వెంచర్లను వేసే వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. చుంచుపల్లి తండా గ్రామపంచాయతీ పరిధిలో సర్వేనెంబర్ 24 లో వేసిన అక్రమ లేఅవుట్లు వెంచర్లు గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా వేసినవి ఎవరైనా కొనుగోలు చేసిన విక్రయించిన ఎటువంటి నిర్మాణాలు చేపట్టిన పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలియచేసినప్పటికీ అవేవీ పట్టించుకోకుండా అక్రమ వెంచర్లు వేసి అనుమతులు లేని ప్లాట్లు అమాయకులకు అంట కడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంచర్లలో ఉన్న ప్లాట్లుగా వేసిన వాటిని ఆనవాళ్లు లేకుండా తీసివేయాలని కోరుతున్న ప్రజలు.

## విద్యుత్ కార్మికుల సమ్మె.



మధిర,ఏప్రిల్ 8 నిజం చెపుతాం విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్స్, అన్మాండ్, పీస్ రేట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఆర్టిజన్స్ జేఏసీ పిలుపుమేరకు మధిర విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయ సమీపంలో దీక్షా శిబిరం ఏర్పాటు చేసుకొని మధిర డివిజన్ పరిధిలోని కార్మికులు సమ్మె కొనసాగిస్తున్నారు. కార్మికుల సమస్యలు యాజమాన్యం పరిష్కరించే వరకు నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నట్లు కార్మికులు తెలియజేశారు. ఈ సమ్మెకు విద్యుత్ శాఖలోని ప్రధాన ట్రేడ్ యూనియన్స్ 327 యూనియన్, 1104 యూనియన్ మరియు టిఆర్వికే ఎస్ యూనియన్ మధిర డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొని పూర్తిస్థాయిలో పాల్గొని సంఘీభావం తెలియజేశారు.

## షైన్ హై స్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే సెలెబ్రేషన్స్...



బోనకల్ ఏప్రిల్ 8 నిజం చెపుతాం స్థానిక షైన్ హై స్కూల్ లో కిండర్ గార్టెన్ విద్యార్థుకు గ్రాడ్యుయేషన్ డే చాలా ఘనంగా నిర్వహించారు...చిన్నారులు ఈ అకాడమిక్ ఇయర్ పూర్తి చేసుకున్న సందర్భంగా చిన్నారులకు సర్టిఫికెట్స్ ని జారీ చేసారు... ఈ సందర్భంగా కరెస్పాండంట్ అన్సర్ పాషా మాట్లాడుతూ చిన్నారులను అభినందించారు.. ఈ గ్రాడ్యుయేషన్ డే అనేది పిల్లలకి మంచి ప్రోత్సాహకం గా ఉపయోగపడుతుందని అన్నారు...ఈ కార్యక్రమం లో కరెస్పాండంట్ షేక్ అన్సర్ పాషా, డైరెక్టర్ షేక్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ అయిటిపాముల శ్వేత, అడ్మినిస్ట్రేషన్ డేగల వేలాద్రి, కిండర్ గార్టెన్ ఉపాధ్యాయులు ఉప్పుగశీట్ల కమల, మోర్ల ఉమారాణి, షేక్ రుక్సానా, కేసరి స్వప్న, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంతర్గత రహదారులు అన్నీ సిసి రోడ్లుగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం : డా.కోట రాంబాబు....

మధిర ఏప్రిల్ 8 నిజం చెపుతాం గ్రామాల్లో మట్టి రోడ్లు గా ఉన్న అంతర్గత రహదారులను సిసి రోడ్లుగా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులను కేటాయిస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా. కోట రాంబాబు అన్నారు. మండలంలోని నిదానపురం గ్రామంలో గురువారం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి నిధులతో నిర్మించనున్న సిసి రోడ్డుకు వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలకు ఎంపీ కోటా నుండి సిసి రోడ్ల కు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా మధిర నియోజకవర్గంను అభివృద్ధి పథంలో ఉరుకులు పెట్టిస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు నియోజకవర్గ ప్రజలు రుణపడి ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో టెలికం అడ్వైజరీ కమిటీ మెంబర్ అమరవాది సత్యనారాయణ రెడ్డి, గ్రామ సర్పంచ్ వెంపాటి రత్నకుమారి, కటికల సీతారామి రెడ్డి, గుండా



వీరారెడ్డి, చావలి రామరాజు, ఐలూరి జనార్ధన రెడ్డి, కపిలవాయి సత్యనారాయణ రాజు, వెంపాటి ప్రభాకర్, రమేష్, ఇర్మియా, అక్కినపల్లి నాగేశ్వరరావు, సోమ రవికాంత్ తదితరులు పాల్గొన్నారు....

# భారీ తుఫానుతో దెబ్బతిన్నసీఆర్పీఎఫ్ జీ/141 బెటాలియన్ శిబిరం.



భద్రాచలం ఏప్రిల్ 08(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:చెన్నపురం జేటీఎఫ్ వద్ద ఉన్న సీఆర్పీఎఫ్ జీ/141 బెటాలియన్ శిబిరం సోమవారంకురిసిన భారీ వర్షానికి తీవ్రంగా దెబ్బతిన్నది. దీనివల్ల శిబిర మౌలిక సదుపాయాలకు భారీ నష్టం వాటిల్లింది. బలమైన గాలులు మరియు తీవ్రమైన తుఫాను పరిస్థితుల కారణంగా, సైనికుల కోసం ఉద్దేశించిన రేకుల పైకప్పు బ్యారక్‌లు పూర్తిగా దెబ్బతిని, అనేక చోట్ల కూలిపోయాయి. ఈ తుఫాను శిబిరంలోని విద్యుత్ పరికరాలు, కంప్యూటర్ వ్యవస్థలు, కూలర్లు మరియు ఇతర ముఖ్యమైన పరికరాలకు కూడా గణనీయమైన నష్టాన్ని కలిగించింది. సైనికుల భద్రతను నిర్ధారించడానికి మరియు అవసరమైన సేవలను పునరుద్ధరించడానికి యూనిట్ తక్షణ చర్యలు తీసుకుంది. నష్ట అంచనా కొనసాగుతోంది మరియు దెబ్బతిన్న మౌలిక సదుపాయాల మరమ్మత్తు మరియు పునరుద్ధరణ కోసం అవసరమైన చర్యలుప్రారంభించబడుతున్నాయని అధికారులు తెలిపారు.

# రాష్ట్ర ఉత్తమ సేవా పురస్కారం పొందిన పిల్లల వైద్య నిపుణుడికి టిఎస్ యుటిఎఫ్ అభినందన

భద్రాచలం ఏప్రిల్ 8(నిజం చెపుతాంన్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:సేవాభావం, నిబద్ధత, వైద్య నైపుణ్యం---ఈ మూడు విలువలను ఆచరణలో నిలబెట్టిన భద్రాచలానికి చెందిన ప్రముఖ పిల్లల వైద్య నిపుణుడు టీఎస్ యుటిఎఫ్ రిటైర్డ్ సీనియర్ నాయకులు పి లక్ష్మీనారాయణ అల్లుడు డాక్టర్ క్రాప విజయ్ రాష్ట్ర ప్రభుత్వం చేత విశిష్ట గౌరవాన్ని అందుకున్నారు. చిన్నారుల ఆరోగ్య సంరక్షణలో ఆయన చేసిన కృషికి గుర్తింపుగా ప్రభుత్వం ఆయనను ఉత్తమ సేవా పురస్కారంతో సత్కరించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక లో భాగంగా, ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా,
2026 ఏప్రిల్ 7న నిర్వహించిన ఘన కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా ఈ పురస్కారం అందజేయబడింది. .
చిన్నారుల ఆరోగ్యానికి అంకితభావంతో పనిచేస్తూ, అనేక కుటుంబాలకు ఆయన ఆశాకిరణంగా నిలిచారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే తపనతో ముందుకు సాగుతున్న ఆయన, ఆర్థికంగా బలహీన వర్గాలకు అందుబాటులో ఉండే విధంగా సేవలు అందించడం ద్వారా ప్రత్యేక గుర్తింపును సంపాదించారు.ఈ సందర్భంగా నేడు (08/04/2026) టీఎస్ యుటిఎఫ్ నాయకత్వం డాక్టర్ విజయ్‌ను అభినందిస్తూ శాలువా కప్పి, పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించింది. వారి సేవలు సమాజానికి ఆదర్శప్రాయమని కొనియాడింది.టీఎస్ యుటిఎఫ్, జిల్లా కార్యదర్శి విజయ్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ క్రాప విజయ్ అందుకున్న ఈ గౌరవం ఆయన వ్యక్తిగత ప్రతిభకు మాత్రమే కాకుండా భద్రాచలం ప్రాంతానికి కూడా గర్వకారణంగా నిలిచింది. భవిష్యత్తులో ఆయన సేవలు మరింత విస్తరించి, సమాజానికి మరిన్ని మేలు చేకూర్చాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి విజయ్ కుమార్, భద్రాచలం ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ టీవీఎస్ ప్రసాద్,భద్రాచల మండల అధ్యక్షులు కొమరం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పి ఎస్ వి ప్రసాద్ బాబు, ట్రెజరర్ ఆశలత, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్,కన్వీనర్ సైదులు, సీనియర్ నాయకులు రాజా శ్రీనివాస్ , మండల బాధ్యులు జి వెంకటేశ్వర్లు తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు.



# కళా రత్న అవార్డు అందుకున్న నర్సంపల్లి మాజీ సర్పంచ్

### హనుమ నాయక్ రాథోడ్...

మాడ్గుల ఏప్రిల్ 08 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని నర్సంపల్లి మాజీ సర్పంచ్ హనుమ నాయక్ రాథోడ్ కు ప్రపంచ బంజారా దినోత్సవం సందర్భంగా బుధవారం కళా రత్న అవార్డు అందుకున్నట్టు ఆయన చెప్పారు. ఈ మేరకు కర్ణాటక రాష్ట్రంలోని గుల్బర్గా జిల్లాలో నిర్వహించిన ప్రపంచ బంజారా దినోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరై ఆయన చేసిన ఉత్తమ సామాజిక సేవా కార్యక్రమాలను రాథోడ్ ట్రస్ట్ అధినేత డాక్టర్ నరేష్ నాయక్ గుర్తించి కళా రత్న అవార్డుకు ఎంపిక చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈ మేరకు రాథోడ్ ట్రస్ట్ అధినేత డాక్టర్ నరేష్ చేతుల మీదుగా కళారత్న అవార్డు అందజేసి శాలువతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ నేను చేసిన సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి అవార్డు అందజేసినందుకు ఆయన బంజారా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం

### -ప్రారంభించిన 17 వ వార్డు కౌన్సిలర్ మడుపు లక్ష్మమ్మ గోపాల్

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 8 (నిజం చెపుతాం):- ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రి (జంచీజ)లో "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం"ను 17వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి మడుపు లక్ష్మమ్మ గోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ , మెడికల్ ఆఫీసర్స్ ఉష్ర, కీర్తన, విజయేందర్, హెల్త్ సూపర్ వైసర్స్ మరియు ఆశ వర్కర్లు గర్భిణీ స్త్రీలకు మరియు తల్లులకు పౌష్టికాహారం, సమయానుసార వైద్య సేవల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.



# వెల్ జర్లలో బంతి పూలు... రోడ్డుపై పరబోత

### ఎవ్వరూ కొనడం లేదని రైతన్నల ఆవేదన

### ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని వేడుకోలు



ఫరూఖ్ నగర్ ఏప్రిల్ 08 నిజం చెపుతాం (శివ)పండించిన పంటకు సరైన ధర రాకపోతే రైతు కష్టం విలువ లేకుండా పోతుంది.ప్రస్తుతం అదే పరిస్థితి ఫరూఖ్‌నగర్ మండలం వెల్ జర్ల గ్రామంలో కనిపిస్తోంది.ఎర్రటి మట్టిలో ఎంతో శ్రమతో సాగు చేసిన బంతి పూలు... ఇప్పుడు రోడ్డుపై పరబోసే పరిస్థితి ఏర్పడింది.పండుగల సీజన్ కాకపోవడం, మార్కెట్‌లో డిమాండ్ తగ్గిపోవడం వల్ల బంతి పూలకు ధరలు పూర్తిగా పడిపోయాయి.కోతకు సిద్ధమైన పూలను బుధవారం ఉదయం హైదరాబాద్ మార్కెట్‌కు తీసుకెళ్లినా కొనుగోలుదారులు కనిపించకపోవడంతో రైతులు తీవ్ర నిరాశకు గురయ్యారు. కేవలం 5 రూపాయలకు కేజీ కూడా తీసుకోవడం లేదని తమ గోడును వెలబోసుకుంటున్నారు.చివరకు రవాణా ఖర్చులు కూడా తిరిగి రాకపోవడంతో, వెల్ జర్ల శివారులోని రహదారి పక్కన పూలను రోడ్లపై పారబోసి వెళ్లిపోవాల్సిన పరిస్థితి నెలకొంది. పండించడానికి పెట్టిన పెట్టుబడి కూడా రావడం లేదు.రోజంతా కష్టపడి సాగు చేసిన పంట ఇలా వృథా కావడం చాలా బాధగా ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మధ్యవర్తుల ఆధిపత్యం, సరైన మార్కెటింగ్ సౌకర్యాల లేమి కూడా ఈ సమస్యను మరింత తీవ్రము చేస్తున్నాయి.స్థానికంగా కోల్డ్ స్టోరేజ్, నేరుగా మార్కెట్‌కు కలుపుకునే వ్యవస్థలు ఉంటే రైతులకు కొంత ఉపశమనం కలిగే అవకాశం ఉందని రైతులు సూచిస్తున్నాయి.ప్రభుత్వం తక్షణమే స్పందించి కనీస మద్దతు ధర ప్రకటించి రైతులను ఆదుకోవాలని వారు కోరుతున్నారు

# చెరువులు కబ్జా చేస్తే కఠిన చర్యలు





### చిన్న నీటిపారుదల శాఖ డిఈఈ సమ్మయ్య..

మాడ్గుల ఏప్రిల్ 08(నిజం చెపుతాం): మండలంలోని చెరువులు,కుంటలు కబ్జా చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని చిన్న నీటిపారుదల శాఖ డిఈఈ సమ్మయ్య హెచ్చరించారు.ఈ మేరకు అప్పారెడ్డిపల్లి కొత్తచెరువులోని సర్వే నెంబర్ 168 లో గత రెండు సంవత్సరాల క్రితం హైదరాబాద్ కు చెందిన ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి చెరువు భూమిని కొనుగోలు చేసి చెరువు అలుగుకు అడ్డంగా కంచె ఏర్పాటు చేశారు.ఈ విషయంపై గ్రామానికి చెందిన కొంతమంది రైతులు చిన్న నీటిపారుదల శాఖ అధికారులకు ఫిర్యాదు చేయగా అందుకు స్పందించిన నీటిపారుదల శాఖ అధికారులు బుధవారం గ్రామ రైతుల సమక్షంలో జెసిబి సహాయంతో అలుగుకు అడ్డంగా చేసిన ఫెన్సింగ్ ను ధ్వంసం చేశారు.అందుకు కొంతమంది గ్రామ రైతులు చిన్న నీటిపారుదల శాఖ అధికారులకు జేజేలు పలికారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఏఈ మహేష్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హాఫీజ్ పేట్ యువనాయకుడు నిమ్మల ధాత్రీనాథ్ గౌడ్ జన్మదిన వేడుకలు



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 08 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - ఎన్ ఎం జి చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు హాఫీజ్ పేట్ డివిజన్ యువనాయకుడు నిమ్మల ధాత్రీనాథ్ గౌడ్ జన్మదిన వేడుకలు బుధవారం రోజు మియాపూర్ లోని అయన కార్యాలయంలో . ఘనంగా నిర్వహించారు. ఆయన అభిమానులు, శ్రేయోభిలాషులు హాజరై కేక్ కట్ చేసి, శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఏ స్వర్థం లేకుండా ప్రజల కష్టాలు తీర్చే నాయకుడు ధాత్రినాథ్ గౌడ్ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనప్రియ శ్రీనివాస్, గౌతమ్, హరికృష్ణ, రామకృష్ణ, సుధాకర్, సుధీర్,విజయ్, విష్ణు, శ్రీచరణ్, తరుణ్, విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

# సోలిపూర్ లో మెరుగైన విద్యుత్ అందిస్తాం

### సోలిపూర్ కౌన్సిలర్ సింగపాగ శిరీష అనిల్ కుమార్

### ఎమ్మెల్యే సహకారంతో విద్యుత్ సమస్యల పరిష్కారం





ఫరూఖ్ నగర్ ఏప్రిల్ 08 నిజం చెపుతాం (శివ)
షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో సోలిపూర్ గ్రామంలో విద్యుత్ సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నామని వార్డు కౌన్సిలర్ సింగపాగ శిరీష అనిల్ కుమార్ స్పష్టం చేశారు. బుధవారం సోలిపూర్ లో 10% పార్కు భూమి, స్మశాన వాటిక ఇంకా తదితర ప్రాంతాలలో విద్యుత్ సమస్యలు పరిష్కారం చేశామని తెలిపారు. నూతన విద్యుత్ స్తంభాలు, విద్యుత్ వైర్లు తదితర సామాగ్రిని ఏర్పాటు చేసుకుని నాణ్యమైన కరెంటును సరఫరా చేసేందుకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకున్నట్లు కౌన్సిలర్ శిరీష అనిల్ కుమార్ స్పష్టం చేశారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో వార్డును పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాల రూపకల్పనలో అభివృద్ధి చేస్తానని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ పంతులు గడ్డం కృష్ణయ్య కుమ్మరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు..

# తలసాని వైఖరి మార్చుకోవాలి

అమీర్ పేట్, ఏప్రిల్ 8(నిజం చెప్తాం): కాంగ్రెస్ పార్టీ సనత్ నగర్ డాక్టర్ కోటి నీలిమా ఆదేశాలనుసారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలవకుండా సత్వర పరిష్కారం కోసం పార్టీ కార్యకర్తలు గౌరవనీయులు డాక్టర్ డాక్టర్ కోట నీలిమ కృషి చేస్తున్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి శ్రీనివాస యాదవ్ ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారు. బిఆర్ఎస్ సమయంలో నిర్లక్ష్యానికి గురైన ప్రతి సమస్యను తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఒక్కటి ఒక్కటిగా పరిష్కరిస్తూ ప్రజలకు మెరుగైన పాలన అందిస్తుందని. అమీర్పేట్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజా రాజేశ్వరి అన్నారు. రాజా రాజేశ్వరి



అమీర్పేట్ డివిజన్ మహిళా ప్రెసిడెంట్, నవీన్ రాజ్, రజనీకాంత్, ఎస్ ఎస్ రావు, ప్రతాప్ నాయక్, దేవి, అమృత, శ్రీకాంత్, పద్మావతి, అనితల్, లక్ష్మీకల, రవి కిరణ్, దివాకర్, వినోద్ కుమార్, బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# కేసులు పెట్టి భయపెట్టాలనే కుట్రలు -- చట్టపరంగా ధీటుగా ఎదుర్కొంటున్న బీఆర్ఎస్!

**కేసులు కాదు... ప్రజలే మా బలం!**

**బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్.**






**"మేము భయపడే వాళ్లం కాదు...**

**చట్టపరంగా కూడా, ప్రజల మధ్య కూడా పోరాటం కొనసాగుతుంది...**

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 09 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – ఈరోజు మియాపూర్ పోలీస్ స్టేషన్‌కు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మరబోయిన రవి యాదవ్ హాజరై, తనపై నమోదు చేసిన అసత్య, అక్రమ కేసుకు సంబంధించి జారీ చేసిన నోటీసుకు సమాధానంగా లిఖితపూర్వకంగా వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ లీగల్ టీమ్ సభ్యులు అడ్వకేట్ లక్ష్మణ్ తో కలిసి మియాపూర్ సీఐ కి అధికారిక రిప్లై లెటర్ సమర్పించారు. అదేవిధంగా, ఎమ్మెల్యే అరికాపూడి గాంధీ అనుచరులు నమోదు చేసిన తప్పుడు కేసును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, బీఆర్ఎస్ లీగల్ టీమ్ హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పులను పోలీసులకు సమర్పించింది. ఈ సందర్భంగా రవి యాదవ్ ధీటుగా స్పందిస్తూ – -- "ప్రజల సమస్యలు లేవనెత్తితే కేసులు పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటైంది.
ఒక్క కేసు పెడితే భయపడతామనుకుంటే అది వారి అజ్ఞానం!"
ఎంత కేసులు పెట్టినా వెనక్కి తగ్గేది లేదు!" అని స్పష్టం చేశారు. రవి యాదవ్ కి అండగా నిలుస్తూ శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో మియాపూర్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఐక్యతను చాటారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ శుభరాజ్, వల్ల హరీష్ రావు, ఎర్రబెల్లి సతీష్ రావు, నవతా రెడ్డి, గోపురాజు శ్రీనివాస్, రామకిషన్ గౌడ్, రోజా, కిరణ్, విజయ్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఆర్. కార్తికేయ, అలావుద్దీన్ పటేల్, సురేష్ యాదవ్, శ్రీకాంత్, సంగారెడ్డి, షేక్ జమీర్, శివరాజ్ ముదిరాజ్, మల్లేష్, గణేష్ రెడ్డి, మజిత్, సంతోష్ నాయుడు, ముజీబ్, శ్రీనివాస్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు





నేరేడుచర్ల, ఏప్రిల్ 8/నిజం చెపుతాం న్యూస్ :- నేరేడుచర్ల మున్సిపల్ కార్యాలయంలో ది. 8-4-2026 బుధవారం మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం కార్యాలయంలో తన చాంబర్లో కేక్ కట్ చేసిన చైర్మన్ కొణతం చిన్న వెంకట్ రెడ్డి కి మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల సందీప్ కుమార్ రెడ్డి కేక్ తినిపిస్తూ జన్మదిన శుభాకాంక్షలు మున్సిపల్ కమిషనర్ నాగరాజు మున్సిపల్ చైర్మన్ వెంకటరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు మున్సిపల్ కౌన్సిలర్లు, చైర్మన్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో,మున్సిపల్ మేనేజర్ షేక్ యాకుబ్ పాషా, సైదులు, శ్రీకాంత్ మున్సిపల్ సిబ్బంది, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, మచ్చ శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రకాష్, మాజీ కౌన్సిలర్ రణఫంగ నాగయ్య, కాంగ్రెస్ నాయకులు బెల్లంకొండ నరసింహారావు,మాజీ గ్రంథాలయ చైర్మన్ కర్రి సూరిబాబు, ముత్యశాఖ చైర్మన్ యామిని వీరయ్య, లీలామణిషా రెడ్డి,చింతమల్ల సైదులు, పాండు నాయక్, గుంటూరు శ్రీనివాస్, సత్యనారాయణ రెడ్డి రామాంజి గౌడ్,యారవ సురేష్ , సిపిఐ పార్టీ నాయకుడు ధనుంజయ నాయుడు, పట్టణ పుర ప్రముఖులు,వ్యాపారస్తులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు,కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు అధ్యక్షులు ఇస్తియాక్, రజాక్ చింతల చెరువు సైదులు, పొన్నం సుఖేందర్ గౌడ్, వీరబాబు, ఉదయ్, శ్రవణ్, చైర్మన్ కొణతం వెంకటరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# నాగార్జున ఉన్నత పాఠశాలలో మహిళలకు స్వయం ఉపాధి కోసం ఉచిత టైలరింగ్ కార్యక్రమం ప్రారంభోత్సవం.





శేరిలింగంపల్లి, ఏప్రిల్ 08 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – రాయదుర్గం, దర్గా, మదర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎ. భరత్ కుమార్ గౌడ్ గచ్చిబౌలి డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ సహకారంతో మహిళలందరి కోసం స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకొని తమకాలపై తాము నిలబడేటట్లుగా ఒక చక్కని అవకాశం కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమం బుధవారం రోజు పాఠశాల ఆవరణలో ప్రారంభోత్సవానికి విచ్చేసిన మహిళలందరూ తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మదర్ ఫౌండేషన్ చైర్ పర్సన్ సంధ్యా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా. ఆమె మాట్లాడుతు మహిళల కోసం ఇంతటి చక్కని కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు తాను కూడా ఆనందాన్ని వ్యక్తం చేశారు. మహిళలందరికీ ఇది ఒక్క గొప్ప అవకాశం అని చెప్పారు. ఈ ట్రైనింగ్ కి 13 రకాలుగా ఉపయోగపడే కావలసిన సామాగ్రి (మెటీరియల్) అంతా కూడా ఏ .భరత్ కుమార్ గౌడ్ గారు అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమానికి 200 పైగా మహిళలు విచ్చేసి తమ పేర్లు నమోదు చేసుకోవడానికి ముందుకు వచ్చారు. ఇంకా ఎంతోమంది ముందుకు రావడానికి కూడా ఆసక్తి చూపుతున్నారని భరత్ కుమార్ తెలిపారు. ఇలాంటి కార్యక్రమం నానక్ రామ్ గూడ లో కూడా ప్రారంభం చేస్తామని చెప్పారు .ఇలాంటి అవకాశం మహిళలందరూ కూడా సద్వినియోగం చేసుకొని వారి ఉపాధిని కల్పించుకోవాలనీ సూచించారు.

# లక్ష్మాపురంలో పాడిపశువులకు ఉచిత టీకాల పంపిణీ

**- గాలికుంటు వ్యాధి నివారణకు ముందడుగు,75 పశువులకు టీకాలు**




నాగారం ఏప్రిల్ 08. నిజం చెపుతాం నాగారం మండలంలోని లక్ష్మాపురం గ్రామంలో బుధవారం పాడిపశువులు మరియు దూడలకు గాలికుంటు వ్యాధి నివారణ కోసం ఉచిత టీకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గుగులోతు రవీందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మొత్తం 35 గేదెలు మరియు దూడలకు, అలాగే 40 తెల్ల పశువులకు టీకాలు వేయడం జరిగింది. పశువుల ఆరోగ్యం కాపాడేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది పసునూరు జేవివో వై నాగరాజు, రైతులు షగంటి సత్తయ్య, పందిరి వీరసోములు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# తలసాని వైఖరి మార్చుకోవాలి...



అమీర్ పేట్, ఏప్రిల్ 8(నిజం చెప్తాం): కాంగ్రెస్ పార్టీ సనత్ నగర్ డాక్టర్ కోటి నీలిమా ఆదేశాలనుసారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలవకుండా సత్వర పరిష్కారం కోసం పార్టీ కార్యకర్తలు గౌరవనీయులు డాక్టర్ డాక్టర్ కోట నీలిమ కృషి చేస్తున్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి శ్రీనివాస యాదవ్ ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారు. బిఆర్ఎస్ సమయంలో నిర్లక్ష్యానికి గురైన ప్రతి సమస్యను తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఒక్కటి ఒక్కటిగా పరిష్కరిస్తూ ప్రజలకు మెరుగైన పాలన అందిస్తుందని. అమీర్పేట్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజా రాజేశ్వరి అన్నారు. రాజా రాజేశ్వరి అమీర్పేట్ డివిజన్ మహిళా ప్రెసిడెంట్, నవీన్ రాజ్, రజనీకాంత్, ఎస్ ఎస్ రావు, ప్రతాప్ నాయక్, దేవి, అమృత, శ్రీకాంత్, పద్మావతి, అనితల్, లక్ష్మీకల, రవి కిరణ్, దివాకర్, వినోద్ కుమార్, బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆయూబ్ పాషా గారికి ఘన సన్మానం



ఊర్కొండ ఏప్రిల్ 8, (నిజం చెపుతాం)మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా శ్రీ ఆయూబ్ పాషా ఎంపిక కావడంతో మండల కేంద్రంలోని ఐచీ= క్యాంపు కార్యాలయంలో పూలమాల శాలువతో ఆపార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు రమేష్ నాయక్ , ఉప సర్పంచుల సంఘం అధ్యక్షుడు పోలె రాజు , సర్పంచులురుక్మా రెడ్డి మహేష్ , బంగారు , శైలజ శ్రీశైలం , అంజమ్మ హనుమంతు కాంగ్రెస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు గుంజ ఆదినారాయణ నాయకులు అబ్దుల్ సమి, గోపాల్ , వహీద్ , మనోహర్ రెడ్డి , ఖాజా మైనోద్దీన్ , శేరిబాబా, మధుసూదన్ రెడ్డి , ప్రభాకర్ , రాజు , శ్రీశైలం , అడ్వకేట్ సత్యనారాయణ , మ్యాకల శ్రీనివాసులు తదితరులు ఉన్నారు

# క్షయ రహిత సమాజం టీబీ ముక్త్ భారత్ లక్ష్యం



హుజూర్ నగర్ ఏప్రిల్8 నిజం చెపుతాం న్యూస్ టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు హుజూర్ నగర్ సిపిఎం ఆఫీసు లో చాతి ఎక్సరే శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ మాట్లాడుతూ 2030 నాటికి దేశం మొత్తాన్ని క్షయవ్యాధి రహితంగా మార్చడం టీబీ ముక్త్ భారత్ లక్ష్యమని తెలియజేశారు. రెండు వారాలకు మించి దగ్గు, బరువు కోల్పోవడం, తేమడలో రక్తజీరలు, రాత్రి వేళల్లో జ్వరం ఉన్నట్లయితే టీబీగా అనుమానించి వెంటనే పరీక్ష చేయించుకోవాల్సిందిగా కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా టీబీ పరీక్షలు నిర్వహించి మందులు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈరోజు ఎక్సరే శిబిరంలో 80 మందికి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో5 వార్డు కౌన్సిలర్లు యరగాని సుష్మ మురళి, ఆరో వార్డు కౌన్సిలర్ శీలం నాగమణి శ్రీనివాస్, టీబీ కోఆర్డినేటర్ ప్రసాద్,మాధవరెడ్డి, నర్సింగ్ ఆఫీసర్ శివ,ఆరోగ్య కార్యకర్తలు ఇందిరాల రామకృష్ణ, బండారు కవిత గండు ప్రశాంతి, ,ట్రీట్మెంట్ సూపర్వైజర్ మమత, మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీగా ఎన్నికైనందుకు సన్మానం



జడ్చర్ల ఏప్రిల్ 8, (నిజం చెపుతాం) మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర ఆనంద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా నియామకమయ్యారు. ఈ నేపథ్యంలో, బుధవారం ఉదయం సంజీవయ్య కాలనీ కమాన్ వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మరియు కార్యకర్తలు ఆయనకు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు ఆనంద్ కి పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. పార్టీ పట్ల ఆయన చూపిస్తున్న నిబద్ధతను, 14వ వార్డులో పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషిని ఈ సందర్భంగా నేతలు కొనియాడారు. సన్మానం అనంతరం ఎర్ర ఆనంద్ మాట్లాడుతూ"నాపై నమ్మకం ఉంచి జిల్లా జనరల్ సెక్రటరీగా బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్టానానికి, ఎమ్మెల్యే అనిరుధ్ కి నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని, కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని" ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, వార్డు ప్రతినిధులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు

# డిసిఎం , బొలెరోలు ఢీ ...ఇద్దరు మృతి...





మేళ్లచెరువు, ఏప్రిల్ 8.నిజం చెపుతాం న్యూస్ దురాజ్ పల్లి గట్టుకు వెళ్తుండగా వారి వాహనాన్ని తెల్లవారు జామున డీసీఎం బలంగా ఢీకొట్టింది.సూర్యాపేట పట్టణ శివారులో బుధవారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో మేళ్లచెరువుకు చెందిన ఇద్దరు భక్తులు ప్రాణాలు కోల్పోయారు. మేళ్లచెరువుకు చెందిన 20 మంది భక్తులు బొలెరోలో దురాజ్ పల్లి గట్టు కు దర్శనానికి వెళ్తుండగా వారి వాహనాన్ని తెల్లవారు జామున డీసీఎం బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో సతీశ్ (25), నర్సింహారావు (36) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, తీవ్రంగా గాయపడిన మరికొందరిని చికిత్స కోసం ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు

# ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఉదండాపూర్ గ్రామస్తులు



జడ్చర్ల ఏప్రిల్ 8, (నిజం చెపుతాం)పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా బుధవారం ఉదండాపూర్ నిర్వసితులకు ఇండ్ల పరిహారం రావడంతో ఉదండాపూర్ గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామస్థులు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ పాలెం సుదర్శన్ గౌడ్ ఉదండాపూర్ గ్రామ సర్పంచ్ తంగేలిపల్లి. శేఖర్ ఉపసర్పంచ్ మ్యాతరి. నరేష్ మాజీ సర్పంచ్ పాతింటి. రామాంజనేయులు ,వార్డు సభ్యులు, 6వ వార్డు సుధారాణి లింగం గౌడ్ ,7వ వార్డు ఎండి. జహంగీర్ , 9వ వార్డు . జ్యోతి శేఖర్ , మల్లేష్, బోయిని. వెంకటయ్య,ఎన్నశెట్టి మల్లేష్,మ్యాతరి నాగయ్య, జనగారి పెంటయ్య,భాగం సహదేవ్ మరియు గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన రైతు బంధు
## మండల అధ్యక్షుడు చిన్నపాక శ్రీనివాస్



పర్వతగిరి నిజాం న్యూస్ పర్వతగిరి మండలం కల్లెడ గ్రామనికీ చెందిన కీ,,యాసారపు యాకయ్య వడదెబ్బకు ఎంఎ హాస్పిటల్ మరణించగా తెలుసుకొనివారి మృతు దేహం పూలమాల వేసి సంతాపం తెలియజేశారు కుటుంబాన్ని కుమారులు యాకంబ్రం.సురేష్ ను పరామర్శించిన మనోధైర్యం. కల్పించారు ఈ కార్యక్రమం లో గ్రామ అధ్యక్షుడు ముస్తాబ్ అలీ. సోషల్ మీడియా మండల కన్వీనర్ బోట్ల భాస్కర్. బొట్ల మధు, పిట్టల రాజు ,నక్క రాములు, నక్క కొమురయ్య, చిన్నపాక శ్రీకాంత్ , బోట్ల చిన్న వెంకటేశ్వర్లు, దయాకర్ , పసుల శీను, దాసరి రాజు, మహమ్మద్ రఫీ , ఆదొండ సంపత్ తదితరులు ఉన్నారు

# సర్వేపల్లి గ్రామంలో నీటి కొరత



ఆత్మకూర్(ఎం) ఏప్రిల్ 8(నిజం చెపుతాం) ఆత్మకూర్ మండలం సర్వేపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచుతానని తెలిపారు.అదే గ్రామ సర్పంచ్ ఎస్సీ కాలనీలో నీరు రావడంలేదని అడిగితే నేను కారోబార్కు చెబుతానని చెప్తారు.తప్ప పరిష్కారం దిశగా పనులు జరగడం లేదు ఇదే విషయంపై గ్రామపంచాయతీ కారోబార్ ను అడగగా ఉదయం 12 గంటలకు పంపిస్తాను, గ్రామపంచాయతీ ట్యాంకర్ ను పంపిస్తాను అని చెప్పారు.ఇంతవరకు గ్రామపంచాయతీ సిబ్బంది గానీ పంచాయతీ కార్యదర్శి గాని ఇక్కడికి వచ్చి చూసింది లేదు నీళ్లు మాత్రం వస్తాయని చెప్తున్నారు.కానీ రావడం లేదు ఇలాంటి విషయాలను ఆదర్శ గ్రామంగాని ఎలా అభివృద్ధి పథంలో ముందుంటుందని కొందరు ప్రజలు అడుగుతున్నారు.కావున అధికారులు స్పందించి గ్రామ అభివృద్ధి పనులు అన్ని విషయాలు తెలుసుకోవాలని తెలియజేస్తున్నామని తెలిపారు.

# వాటర్ ప్లాంట్ ఏర్పాటు పరిశీలించిన గ్రామ సర్పంచ్

### ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి





సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్ 08,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని కొత్తపేట కాలనీలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో నిర్మించిన వాటర్ ప్లాంట్ వద్ద నాంది కమ్యూనిటీ వాటర్ సర్వీసెస్ ఆధ్వర్యంలో 24 గంటల ప్యూరిఫైడ్ వాటర్ తీసుకువెళ్లే సదుపాయాన్ని (కార్డు) సదుపాయ ఏర్పాటును పరిశీలించారు సంస్థాన్ నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి.ఈ కార్యక్రమంలో వార్డ్ నెంబర్లు మందుగుల బాలకృష్ణ, పందుల యాదగిరి గౌడ్, సూరపల్లి వెంకటేష్, ఎండి ఆలిమ యూసుఫ్, కట్ల వనజ భాస్కర్ చారి, సబవత్ రఘునాయక్, సింగం బిక్షపతి,చింతల శైలజ సత్యనారాయణ, బల్గురి శివ సాగర్, చిలువేరు రమాదేవి శంకర్, నీళ్ల అనిత శంకర్,పట్నం బాలకృష్ణ గౌడ్, నాంది ఫౌండేషన్ సభ్యులు ఉష్కాగుల గిరి గౌడ్, కాలనీ సభ్యులు తదితరులు,పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

### కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం శ్రీనివాస్



చౌటుప్పల్,ఏప్రిల్ 08,(నిజం చెపుతాం):మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలు వారి తల్లి అయినటువంటి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా పేదలకు ఉచిత కంటి వైద్య శిబిరాలు,అవసరం ఉన్నవారికి కంటి ఆపరేషన్లు,అద్దాల పంపిణీ,మందుల పంపిణీ అదేవిధంగా గురుకుల పాఠశాలల్లో,హాస్టల్లో తన సొంత ఖర్చులతో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ అభివృద్ధి చేస్తు విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నారని,నియోజకవర్గం లోని పేద కుటుంబాల వారికి ఆరోగ్యం విషమించినట్లయితే వారి రక్షణ నిమిత్తం ఆయన సొంత ఖర్చులతో ఆపరేషన్లు చేయించి ఎంతోమంది అభాగ్యులను కాపాడుతున్నారని తెలియజేశారు.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి కి మంత్రి పదవి వచ్చినట్లయితే తెలంగాణ రాష్ట్రం,మునుగోడు నియోజకవర్గం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.

# వీ రవెల్లి గ్రామంలో కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ అవగాహన సదస్సు

### -కేర్ హెల్త్ ఇన్సూరెన్స్
### డైరెక్టర్ క్లబ్ మెంబర్ కొండ రవీందర్




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: ఏప్రిల్08(నిజం చెపుతాం) భువనగిరి మండల పరిధిలోని వీరవెల్లి గ్రామ ప్రజలకు భువనగిరి నుండి కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో ఇన్సూరెన్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ డైరెక్టర్ క్లబ్ మెంబర్ కొండ రవీందర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ తోటకూరి శంకరయ్య, ఉపసర్పంచ్ సర్దార్ శ్రీకాంత్ పాల్గొన్నారు. అలాగే రేగు అంజయ్య, రేగు బీరప్ప, సర్దార్ శ్రీశైలం, కంచి మహేష్, నలమాస పారిజాత, రేగు ముత్తయ్య, రేగు నరసయ్య, చందుపట్ల సాలయ్య, చిలువేరు బాల నరసింహ, రేగు మహేష్, బిమరి సతీష్, రేగు సిద్ధులు తదితర గ్రామ పెద్దలు హాజరయ్యారు. ఇక కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ సీనియర్ అడ్వైజర్ నలమాస్ కుమార్, డాక్టర్లు సన్నీ, పోలపాక సురేందర్ కూడా ఈ సదస్సులో పాల్గొని, ఆరోగ్య బీమా ప్రాధాన్యతపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన వారు, ఆరోగ్య బీమా ప్రతి కుటుంబానికి అవసరమని, అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక భారం తగ్గించడంలో ఇది ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. గ్రామ ప్రజలు ఈ కార్యక్రమాన్ని ఆసక్తిగా వినిపించి, ఇన్సూరెన్స్ పథకాలపై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు

# వేములవాడ ముదిరాజ్ వీధి అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన గర్భిణీ స్త్రీలకు శ్రీమంతలు



వేములవాడ ఏప్రిల్ 8 ( నిజంచెపుతాం ముఖ్య అతిథిగా 20 వ వార్డు కౌన్సిలర్ కుమ్మరి శంకర్ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో మున్సిపల్ 20వ వార్డు పరిధిలోని ముదిరాజ్ వీధి అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సిడిపిఓ సౌందర్య మరియు సూపర్వైజర్ ఆదేశాల మేరకు చిన్నారులకు అన్నప్రాసన గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం చేయడం జరిగింది ఇందులో 20వ వార్డు కౌన్సిలర్ కుమ్మరి శంకర్ పాల్గొన్నారు వారికి సన్మానం చేయడం జరిగింది అంగన్వాడీ టీచర్ నాగజ్యోతి ఆర్పీ బాబాయమ్మా ఆశ విజయ లక్ష్మి ఆయా గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల సందర్భంగా కమిటీ ఏర్పాటు




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: ఏప్రిల్08(నిజం చెపుతాం)ఈ నెల 11న జరగబోయే మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల సందర్భంగా భువనగిరి పట్టణంలోని చాళుక్య రాఘవేంద్ర హోటల్‌లో అన్ని రాజకీయ పార్టీల, కుల సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జయంతి ఉత్సవాల కమిటీని ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. జయంతి ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షురాలిగా భువనగిరి పట్టణ మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్‌ను నియమించారు. గౌరవ సలహాదారులుగా పొత్నక్ ప్రమోద్ కుమార్,అతికం లక్ష్మి నారాయణ గౌడ్, పెంట నరసింహ,సుర్వి శ్రీనివాస్ గౌడ్,గొట్టిపముల బాబురావు, మాటూరి అశోక్, కొత్త బాలరాజు,మాటూరి బాలేశ్వర్‌ను ఎంపిక చేశారు. కన్వీనర్‌గా కొత్త నరసింహ స్వామిని నియమించారు. కో-కన్వీనర్లుగా దేవరకొండ నర్సింహ చారి,దరిపల్లి ప్రవీణ్ కుమార్,పంచేద్దుల బాల్ రామ్,పిట్టల బాలరాజు,సబంకర్ వెంకటేష్,బెండ శ్రీకాంత్, సిరికొండ శివకుమార్,యేషాల అశోక్,మాయ కృష్ణ,జిన్న మల్లేష్,కూర శివ కుమార్,రత్నపురం పద్మ,సిద్ధుల పద్మలను నియమించారు. ఈ సమావేశంలో అన్ని కుల సంఘాలు,అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొని పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. జిల్లా కేంద్రంలో జరగబోయే ఈ కార్యక్రమానికి పార్టీలకతీతంగా బీసీ ప్రతినిధులు,బీసీ కుల సంఘాల నాయకులు,బీసీ విద్యార్థులు,ఉద్యోగులు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ బీసీ కులాలకు చెందిన నాయకులు,అన్ని రాజకీయ పార్టీల బీసీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# దేవాలయం నూతన కమిటీ ఎన్నుకోవాలి

### సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి కి
### పాలకవర్గానికి వినతి పత్రం అందజేత





సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్ 08,(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని స్థానిక చౌరస్తాలో నారాయణపురం గ్రామస్తుల సహకారంతో శ్రీ శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం పున ప్రారంభమై 10 సంవత్సరాలు అయ్యింది.గత 10 పది సంవత్సరాల నుండి దేవాలయ కమిటీలో నూతన సభ్యత్వాలు తీసుకోలేదు. 10 సంవత్సరాలుగా ఒక్కరే అధ్యక్షులుగా ఉన్నారు.కావున గ్రామంలోని ప్రతి కులానికి, యువకులకు కమిటీలో నూతన సభ్యత్వాలు ఇచ్చి నూతన కమిటీని ఎన్నుకోవాలని గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి కి, ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి కి, పంచాయతీ కార్యదర్శి సిహెచ్ నవీన్ కుమార్ కి, వార్డు నెంబర్లు పందుల యాదగిరి గౌడ్,సూరపల్లి వెంకటేష్, సభావాత్ రఘునాయక్, బలుగూరి శివ సాగర్, కట్ల వనజ భాస్కర్ చారి, సింగం బిక్షపతి, చింతల శైలజ, సత్యనారాయణ,చిలువేరు రమాదేవి శంకర్, పట్నం బాలకృష్ణ, నీళ్ళ అనిత శంకర్ కు వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు గునిగంటి రాజు గౌడ్, ఉప్పల వెంకటేష్, మాజీ వార్డ్ నెంబర్ చిలువేరు సుజాత వెంకటేష్, ఉప్పల నాగరాజు, బానోతు కిరణ్ నాయక్, కొండ నవీన్ గౌడ్, తదితరులు, పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాల అస్సోనిగూడెం గ్రామంలో వార్షికోత్సవ సంబరాలు




చౌటుప్పల్ ఏప్రిల్ 08 రిపోర్టర్ వర్కాల రఘురామ్ ( నిజం చెపుతాం ) ప్రాథమిక పాఠశాల అస్సోనిగూడెంగ్రామం , మండలం చౌటుప్పల్, జిల్లా యాదాద్రి భువనగిరి లో వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఏ.ఏ.పి.సి చైర్మన్ నక్క అరుణ గారు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్. శోభ, ఉపాధ్యాయుడు వై .అశోక్ కుమార్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు సరస్వతి దేవి చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్ శోభ వార్షిక నివేదికను సమర్పిస్తూ ఈ పాఠశాలలో ఒకటి నుండి ఐదు తరగతులకు గాను 36 మంది విద్యార్థులు చదువుతున్నారని, పాఠశాలలో జరుగుతున్న విద్యా బోధన గురించి తెలుసుకొని గతానికి భిన్నంగా పోయిన(2025-26) విద్యా సంవత్సరం మధ్యలో వివిధ ప్రైవేటు పాఠశాలల నుండి 8 మంది విద్యార్థులు రావడం జరిగిందని, విద్యార్థులందరికీ గుణాత్మకమైన విద్యను అందిస్తూ ప్రభుత్వం చేపట్టే అన్ని రకాల విద్యాపరమైన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామస్తులందరి సహాయ సహకారాలతో వచ్చే విద్యా సంవత్సరంలో మరిన్ని అడ్మిషన్లు పెంచుటకు కృషి చేస్తామని తెలియజేశారు. పాఠశాల అభివృద్ధికి, వివిధ కార్యక్రమాల నిర్వహణకు తోడ్పాటునందిస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈరోజు విద్యార్థులను చక్కగా తయారుచేసిన విద్యార్థుల తల్లులను, యువతను కొనియాడారు.చిన్నారి విద్యార్థిని,విద్యార్థులు వివిధ రకాల ఆట పాటలతో ప్రేక్షకులను ఆనందింపజేశారు , సోది చెప్తామమ్మా సోది చెప్తామనే నాటకీకరణ ద్వారా ఎరుకల నాంచారమ్మ గా పాత్ర పోషించిన ఐదవ తరగతి విద్యార్థిని సాత్విక ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, గౌరవ స్థానిక ఎమ్మెల్యే గారు, గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం , ఏ.ఏ.పి.సి చైర్మన్, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, గతంలో ఈ పాఠశాలలో చదివిన యువతీ, యువకులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాఠశాల అభివృద్ధికి చేస్తున్న కృషిని,ఈ ప్రభుత్వ బడిలో చదివి ఏ.ఈ.ఓ గా సెలెక్ట్ అయిన వారి గురించి, ప్రభుత్వ బడిలో చదివిన గొప్ప గొప్ప వ్యక్తుల గురించి వివరిస్తూ మన గ్రామంలోని బడి ఈడు కలిగిన పిల్లలంతా మన ఊరి బడిలోనే చదవాలని నాటకీకరణ ద్వారా తెలియజేయడం జరిగింది. పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమాన్ని విద్యార్థుల తల్లిదండ్రులతో, గ్రామ యువతి,యువకులతో కలిసి తిలకించిన ఏ. ఏ.పి .సి చైర్మన్ నక్క అరుణ గారు మాట్లాడుతూ మన మండలానికి చివరగా ఉన్నటువంటి చిన్న గ్రామంలో 36 మంది విద్యార్థులను నమోదు చేసి నాణ్యమైన విద్యను అందిస్తూ , విద్యార్థులతో అనేక సాంస్కృతిక కార్యక్రమాలు చేపడుతూ, వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించిన పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని అభినందిస్తూ వచ్చే విద్యా సంవత్సరంలో గ్రామంలోని విద్యార్థులందరినీ ఈ పాఠశాలలోనే నమోదు చేసి పాఠశాల అభివృద్ధికి పాటుపడాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరడం జరిగింది. ఉపాధ్యాయ బృందానికి ఎల్లవేళలా సహకరిస్తూ పాఠశాల అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు . పాఠశాల ఉపాధ్యాయుడు అశోక్ సార్ మాట్లాడుతూ విద్యార్థిని,విద్యార్థులు చక్కటి వేషధారణతో వార్షికోత్సవ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసినందుకు అభినందించడం జరిగింది.

# కొండాపురం గ్రామంలో సిపిఐ ఇంటింటి ప్రచారం - భూనాది కాలువ పూర్తి చేయాలని డిమాండ్

### - సిపిఐ మండల కమిటీ




మోటకొండూరు: ఏప్రిల్08(నిజం చెపుతాం)మోటకొండూరు మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో ఈరోజు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ,ప్రజాస్వామ్య అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,కొండాపురం నుండి ఆత్మకూరు వరకు ఉన్న భూనాది కాలువ పనులను తక్షణమే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కాలువ పూర్తయితే సుమారు1000 ఎకరాల భూమికి సాగునీరు అంది రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో ప్రకటించిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు పశువుల నరసింహ,మంచాల రాధమ్మ,మంచాల పద్మ,ఎండి.పాషా,మంచాల మాధవి,సంచారం మల్లారెడ్డి,మంచాల సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ భీమేశ్వర ఆలయం భక్తుడి పోయిన బంగారు బ్రేస్‌లెట్‌ను నిజాయితీగా అప్పగింత





వేములవాడ ఏప్రిల్ 8 ( నిజంచెపుతాం )వ్యాపారి -- ఆలయ ఈవో చేతుల మీదుగా భక్తుడికి అందజేతరాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ఒక ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది.నర్సంపేటకు చెందిన రంపిస ప్రణయ్ అనే భక్తుడు స్వామివారి దర్శనం అనంతరం ఆలయం బయటకు వెళ్తుండగా ఆయనకు చెందిన బంగారు బ్రేస్‌లెట్ ఆలయం ముందు భాగంలో పడిపోయింది. అక్కడ పెలాలు అమ్ముకునే ఇద్దరు వ్యక్తులు ఆ బ్రేస్‌లెట్ తమదేనని చెప్పుకుంటూ వాదనకు దిగారు.ఈ సమయంలో వేములవాడ గాంధీనగర్‌లో గత పది సంవత్సరాలుగా సోడా బండి వ్యాపారం చేస్తున్న కొంపల్లి రమేష్ ఆ బ్రేస్‌లెట్‌ను వారి దగ్గర నుండి తీసుకొని ఆలయంలో విధులు నిర్వహిస్తున్న ఎస్పీఎఫ్ హోంగార్డులకు అందజేశారు. అనంతరం హోంగార్డులు ఎస్పీ ఎఫ్ హెడ్ కానిస్టేబుల్ ఆ విషయాన్ని ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ గారికి తెలియజేశారు.

భక్తుల ద్వారా సమాచారం అందడంతో ఆలయ అధికారులు వివరాలు సేకరించి, రసీదులు పరిశీలించి బ్రేస్‌లెట్ నిజమైన యజమాని అయిన రప్పిస ప్రణయ్‌కు ఆలయ ఈవో శ్రీ ఎస్. అంజనా రెడ్డి గారి చేతుల మీదుగా తిరిగి అందజేశారు.

నిజాయితీగా వ్యవహరించిన కొంపల్లి రమేష్‌ను ఆలయ ఈవో అభినందించి స్వామివారి శేష వస్త్రం, లడ్డూ ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో విధులు నిర్వహిస్తున్న ఎస్పీఎఫ్, హోంగార్డులు సిబ్బందికి మరియు ఆలయ సిబ్బందికి కూడా ఈవో అభినందనలు తెలిపారు.అందజేసిన బంగారు బ్రేస్‌లెట్ బరువు సుమారు 8 గ్రాములు 130 మిల్లీ గ్రాములు ఉండగా, దాని విలువ సుమారు రూ.1.18 లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు.

# దేవుని తండాలో ఘనంగా టీకా కార్యక్రమం



వేములవాడ ఏప్రిల్ 8 ( నిజంచెపుతాం )రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం దేవుని తండా గ్రామంలో ఈరోజు పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేసే కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. స్థానిక సర్పంచ్ భూక్యా మోహన్ గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పశువైద్య శాఖ అసిస్టెంట్ మౌనిక గారు, బాలకృష్ణ, నవీన్ ,గణేష్ విద్య సిబ్బంది ఉన్నారు. సర్పంచ్ భూక్యా మోహన్ గారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో పశువులకు గాలికుంటు వ్యాధి, ఇతర సీజనల్ వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్తగా ఈ టీకాలు వేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలోని పాడి రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ బర్లకు, ఆవులకు టీకాలు వేయించారు. ఈ కార్యక్రమంలో అటెండర్, పశువైద్య సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అల్లు అర్జున్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు.



## బర్త్‌డే వేడుకలు.తెలంగాణ అల్లు అర్జున్ ఫ్యాన్స్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ శీలం విజయ్ యాదవ్

వేములవాడ ఏప్రిల్ 8 ( నిజంచెపుతాం )వేములవాడ పట్టణంలో అల్లు అర్జున్ జన్మదినాన్ని పురస్కరించుకొని అల్లు అర్జున్ ఫ్యాన్స్ తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శీలం విజయ్ యాదవ్ ఆధ్వర్యంలో వినూత్న సేవా కార్యక్రమాలతో పాటు బర్త్‌డే వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల్లో గర్భాశయ సర్వైకల్ క్యాన్సర్ నివారణపై అవగాహన కల్పించేందుకు హ్యూమ వ్యాక్సిన్ పై పోస్టర్‌ను తెలంగాణ మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్యచే ఆవిష్కరించారు. 9 నుండి 14 ఏళ్లలోపు బాలికలకు హ్యూమ వ్యాక్సిన్ వేయించడం ద్వారా భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్‌ను సమర్థవంతంగా నివారించవచ్చని ఈ సందర్భంగా తెలియజేశారు. సమాజానికి ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ఈ మంచి నిర్ణయం తీసుకున్న అల్లు అర్జున్ గారిని, వారి ఫ్యాన్స్ అసోసియేషన్‌ను ప్రత్యేకంగా అభినందించారు. బర్త్‌డే కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కొండ దేవయ్య అల్లు అర్జున్ ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రటరీ చరణ్, వేములవాడ టౌన్ ఫ్యాన్స్ తిరుపతి, విక్రమ్ యాదవ్, త్రినాథ్, శ్రీపతి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# నిర్దిష్టంగా సర్వే నిర్వహించి రెవిన్యూ సర్వేలో ఉన్నదా ఫారెస్ట్ ఏరియాలో ఉన్నదా తెల్చాలి

## అనంతగిరి జడ్పీటీసీ గంగరాజు

అనంతగిరి ఏప్రిల్ 8 నిజం చెపుతాం( న్యూస్):అనంతగిరి మండలం గరుగుబిల్లి పంచాయితీ సింగవరం గ్రామ పరిధిలో గల సింగవరం రెవిన్యూ సర్వేనెంబర్ 22లో గల 942 ఎకరాల భూమిని జాయింట్ సర్వే నిమిత్తం రెవిన్యూ డిపార్ట్మెంట్ మండల సర్వేయర్ రమేష్,ఫారెస్ట్ డిపార్ట్మెంట్ నుండి ఫారెస్ట్ అధికారి పాపరావు వారి సిబ్బందితో జాయింట్ సర్వే నిర్వహించారు జాయింట్ సర్వేలో పాల్గొన్న అనంతగిరి జడ్పిటిసి దీసరి గంగరాజు ఈ సందర్భంగా జెడ్పిటిసి సభ్యులు దీసరి గంగరాజు మాట్లాడుతూ సంవత్సరాలపాటు రెవెన్యూ డిపార్ట్మెంట్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ మధ్య నలుగుతున్న సమస్య నేటికీ పరిష్కారం కావడం లేదు రెండు డిపార్ట్మెంట్ల అధికారులు ఇప్పటికైనా నిర్దిష్టంగా సర్వే నిర్వహించి రెవెన్యూ సర్వేలో ఉన్నదా ఫారెస్ట్ ఏరియాలో ఉన్నదా తెలిసి గిరిజనులకు సాగు హక్కు పట్టలు ఇవ్వాలని అధికారులకు కోరడం జరిగింది ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు ఈ భూములపై రాకుండా అడ్డుకోవడంతో స్థానికంగా ఉన్న గిరిజనులు పొట్ట చేత పట్టుకుని గుంటూరు నెల్లూరు కృష్ణ కొవ్వూరు ఇలాంటి ప్రాంతాలకు వలసలు వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడుతుంది గిరిజనులకు భూమిపై హక్కు కల్పించి పట్టాలు ఇచ్చినట్లయితే జీడి తోటలు, మామిడి తోటలు వేసి ఆదాయ వనరులను పొందుతారు అధికారుల నిర్లక్ష్యం కారణంతోనే గిరిజనులకు అన్యాయం జరుగుతుంది ప్రభుత్వా రికార్డులలో 942 ఎకరాలు ప్రభుత్వ భూమిగా చూపిస్తుండడంతో రిటైర్మెంట్ పొందిన మాజీ సైనికులకు చూపిస్తున్నారు దీని వలన ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది ఇప్పటికైనా నిర్ధారణ చేసి గిరిజనులకు పట్టాలు ఇచ్చి మాజీ సైనికులకు కేటాయించిన భూములు కూడా వారికున్న హక్కు ప్రకారంగా ఇవ్వడానికి ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారుల పర్యవేక్షణలో జరగకుండా మండల స్థాయి అధికారులకు సర్వే చేయించి పూర్తిస్థాయిలో తేల్చకుండా నత్తనడకన కొనసాగిస్తున్నారు అధికారులు పూర్తి నిర్ణయం తీసుకొని ఇటు ప్రజలకు న్యాయం చేయాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి కిలాయి తవ్టి నాయుడు గరుగుబల్లి మాజీ సర్పంచ్ సింహాచలం సిపిఎం నాయకులు జేష్ఠ వెంకటరమణ టిడిపి మండల అధ్యక్షులు సోవేరి సుబ్బారావు కార్యదర్శి గాలి నరసింహమూర్తి జనసేన మండల అధ్యక్షుడు చిట్టం మురళి టిడిపి మండల అధ్యక్షుడు మండల ఉపాధ్యక్షుడు మజ్జి భీమరాజు,మహేష్ గిరిజన సంఘం నాయకులు నారాజు సురేష్ బాబు పాంగి రాము డిసరి లక్ష్మణరావురేవెన్యూ అధికారులు వి. ఆర్. ఒ కోటిబాబు, సర్వేయర్ వసంత, వి. ఆర్. ఎ. పవిత్ర ఫారెస్ట్ డిఫార్ట్మెంట్ అదికారులు జెగదిష్, స్వామినాయుడు గిరిజనులు పాల్గొన్నారు





# వేములవాడ న్యాయవాదిని చంపుతానని బెదిరింపు

## చర్యల కోసం న్యాయవాదుల నిరసన.



వేములవాడ ఏప్రిల్ 8 ( నిజంచెపుతాం )వేములవాడ బార్ అసోసియేషన్ సభ్యుడు, మాజీ అధ్యక్షుడు పిట్టల భూమేష్‌ను చంపుతానని బెదిరించిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ న్యాయవాదులు ఆందోళన చేపట్టారు. ఈ మేరకు బుధవారం వేములవాడ కోర్టు విధులను బహిష్కరించి, కోర్టు ప్రధాన ద్వారం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సంఘం అధ్యక్షులు పిట్టల మనోహర్ మాట్లాడుతూ, ధర్మపురి పట్టణానికి చెందిన రౌడీషీటర్ గంగాధర్, పిట్టల భూమేష్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాకుండా ప్రాణహాని బెదిరింపులకు పాల్పడడం తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఇలాంటి ఘటనలు న్యాయవృత్తి గౌరవానికి భంగం కలిగిస్తాయని, వెంటనే ప్రభుత్వం స్పందించి సంబంధిత వ్యక్తిపై కఠినమైన చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గొంటి శంకర్, ప్రధాన కార్యదర్శి పుప్పాల భాను కృష్ణ, సంయుక్త కార్యదర్శి కనికరపు శ్రీనివాస్, కోశాధికారి జెట్టి శేఖర్, గ్రంథాలయ కార్యదర్శి మొగిలి సుజాత, క్రీడల కార్యదర్శి వంగల కర్ణ, మహిళ ప్రతినిధి తమిరి అన్నపూర్ణ, సీనియర్ ఈసి సభ్యులు మారుముఖం అనిల్ కుమార్, జూనియర్ ఈసి మెంబర్ ఉల్లెందుల అనిల్, సీనియర్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, తిరుమల గౌడ్, పొత్తూరు అనిల్ కుమార్, గుడిసె సదానందం, రేగుల దేవేందర్, విద్యాసాగర్ రావు, పెంట రాజు, గడ్డం సత్యనారాయణ రెడ్డి, కొడిమ్యాల పురుషోత్తం, నక్క దివాకర్, మాదాసు దేవయ్య, కందుల క్రాంతి కుమార్,నరాల శ్రీనివాస్, కాతుబండ నర్సింగరావు, నడిగోట్ల హరికృష్ణ, పిల్లి మధు, రేగుల రాజకుమార్, మహిళ న్యాయవాదులు పడిగెల మమత, నాయిమా నాసారి తదితరులు పాల్గొన్నారు..

# బాధిత కుటుంబంన్నీ పరామర్శించిన మాజీ విప్ ఆరేపల్లి మోహన్



ఇల్లంతకుంట ఏప్రిల్ 08(నిజం చెపుతాం)ఇల్లంతకుంట మండలంలోని వెంకట్రావు పల్లె గ్రామానికి చెందిన కుమ్మరివేణి నర్సయ్య (ముదిరాజ్) ఇటీవల అనారోగ్యంతో మరణించటం బాధాకరమైన విషయం అని వారినీ స్మరిస్తూ ప్రగడ సానుభూతి తెలియజేసారు. ఈ సందర్భంగా మాజీ విప్ ఆరేపల్లి మోహన్ మాట్లాడుతూ ఉన్నప్పుడు వెంకట్రావు పల్లెకు వచ్చినప్పుడు ఆప్యాయతగా పలకరిస్తూ ఉండేవాడు అన్నారు. పార్టీలో సీనియర్ నాయకుడు అందరితో కలిసిమెలసి గ్రామంలో తమదైన ముద్ర వేసుకున్నాడు. వారి కుటుంబానికి ఎల్లవేళల తోడుగా ఉంటూ నా వంతు సహాయ సహకారాలు అందజేస్తాను అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చల్ల నవీన్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు మామిండ్ల కనుకరాజు, ఉప సర్పంచ్ అనగోని అవినాష్, మంద రాములు, దొడ్డికడి చంద్ర మౌళి, దుద్దేడ బాలగౌడ్, బత్తిని లక్ష్మణ్, మంద రాజు, ఉమ్మంతల సంపత్ రెడ్డి, ఎంద్ర దేవయ్య, మంద అనిల్ కుటుంబ సభ్యులు ఉన్నారు.

# కాకినాడ రూరల్ మండలం పండూరు పీహెచ్సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్..





కాకినాడ, ఏప్రిల్ 8 (నిజం ప్రతినిధి): కాకినాడ రూరల్ మండలం పండూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అకస్మకంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు అందుతున్న వైద్య సదుపాయాలు, అందుబాటులో ఉన్న వైద్యాధికారులు, ఆపరేషన్ థియేటర్, లేబర్ రూమ్, ఇన్ పేషెంట్, అవుట్ పేషెంట్ వివరాలు మెడికల్ అధికారిణిని అడిగి తెలుసుకున్నారు. వైద్య సదుపాయం నిమిత్తం పీహెచ్సీకి వచ్చిన ప్రజలతో మాట్లాడి వారు పొందిన వైద్య సేవలు వివరాలను ఆరా తీశారు. అందుబాటులో ఉన్న వనరులను సద్విని చేసుకొని ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా మలేరియా అధికారి డా. ఐ.ప్రభాకర్, పండూరు వైద్య అధికారి డాక్టర్ కె.మాధవి ఇతర ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఉన్నారు.

# జల్లూరులోని అంగన్వాడి సెంటర్, కుమార్ పురం జిల్లా పరిషత్ పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్..



కాకినాడ, ఏప్రిల్ 8 (నిజం ప్రతినిధి): జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్ బుధవారం పిఠాపురం మండలం పర్యటనలో భాగంగా పాడా పీడీ శివరామ్ ప్రసాద్, ఎంపీడీవో స్వప్న ఇతర అధికారులతో కలిసి జల్లూరు లోని అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. చిన్నారులతో ముచ్చటించి వారి అభ్యసించిన కృత్యాలను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రంలోని కిచెన్, స్టోర్ రూమ్ ను పరిశీలించి సరుకుల వివరాలు, నాణ్యత అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ అంగన్వాడీ సిబ్బందికి సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కుమారపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇతర సిబ్బందితో మాట్లాడి విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలు, తాగునీరు ఇతర సదుపాయాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సజావుగా పరీక్షలు నిర్వహించేందుకు అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు.

# గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల రాష్ట్ర స్థాయి విద్య సదస్సు - పోస్టర్ ఆవిష్కరణ

అనంతగిరి నిజం చెపుతాం న్యూస్ ఏప్రిల్ 8: అల్లూరి జిల్లా అనంతగిరి మండలంగిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాల చిలకలగెడ్డ ఆవరణలో అల్లూరి జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ శెట్టి రాంబాబు, యుటిఎఫ్ సీనియర్ నాయకులు చెట్టి లక్ష్మణ్, నరాజి మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల రాష్ట్ర స్థాయి విద్యాసదస్సు ఏప్రిల్ 12న రంపచోడవరంలో జరుగుతుందని దానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు గుప్తా, శైలజ, కన్యాకుమారి, గంగా ప్రసాద్, సూరిబాబు, లక్ష్మీ నారాయణ, మత్స్య రాజు, రాంబమణి , వినోద్ నరాజి ప్రసాద్ రావు,డొంబు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ శెట్టి రాంబాబు, చెట్టి లక్ష్మణ్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గిరిజన ప్రాంత ప్రజల విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించడానికి ఆశ్రమ, జిపిఎస్ పాఠశాలలు పనిచేస్తున్నాయి. ఈ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు విద్యను బోధించు ఉపాధ్యాయులకు రకరకాల సమస్యలు కొనసాగుతున్నాయివిద్యార్థుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే పలిమర్లు ఉన్నతాధికారులకు మంత్రి కి ప్రాతినిధ్యం చేసాము. కానీ ఇప్పటికి సమస్యలు పరిష్కారం కాలేదు. ఈ నేపథ్యంలో విద్యార్థుల ఉపాధ్యాయుల సమస్యలు మరోమారు ప్రభుత్వం దృష్టికి, గిరిజన సంక్షేమ శాఖ దృష్టికి తీసుకువచ్చే నిమిత్తం ఆరవ రాష్ట్రస్థాయి గిరిజన విద్యా సదస్సును 2026 ఏప్రిల్ 12న ఉదయం 10 గంటలకు పోలవరం జిల్లా రంపచోడవరంలో నిర్వహిస్తున్నాము. ఈ సదస్సుకి గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు విద్యారంగ శ్రేయోభిలాషులు హాజరు కావాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు మొదలగు వారు పాల్గొన్నారు.



## జూనియర్ కళాశాల వసతి కోసం నిధులు కేటాయించకపోవడం కూటమి ప్రభుత్వం విఫలం..





### జై భారత్ నేషనల్ పార్టీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు బద్నాయిన చంటి బాబు డిమాండ్

అనంతగిరి నిజం చెపుతాం న్యూస్ ఏప్రిల్ 8:అల్లూరి జిల్లా అనంతగిరి మండలంలో ఒకే ఒక్క జూనియర్ కళాశాల ఉంది.ఈ కలశాల ప్రారంభమై దాదాపుగా 30 ఏళ్ళు దాటిన కళాశాలలో చదువుతున్న ఆదివాసి విద్యార్థులకు ఉండడానికి వసతి గృహం లేకపోవడం చాలా దారుణమని జై భారత్ నేషనల్ పార్టీ, అరకు పార్లమెంట్ అధ్యక్షులు బద్నాయిన చంటిబాబు అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూగతంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అనేక సార్లు ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్,ఐటిడిఏ, పిఓ గ్రీవెన్స్ లో హాస్టల్ బిల్డింగ్ కావాలని ఆర్జీలో పెట్టడం జరిగిందని నేటికీ పాలకులు కానీ అధికారి కూడా స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేసారు.

కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విద్య వ్యవస్థలో సమూలమైన మార్పులు తో పాటు ఎటువంటి లోటుపాట్లు లేకున్నా చూసుకుంటానని చెప్పడం జరిగిందని గుర్తు చేసారు.కానీ గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల విద్యార్థులతో చాలాసార్లు మండల హెడ్ క్వార్టర్ లో ర్యాలీలో చేశామన్నారు.

ఎమ్మెల్యే,కూటమి నేతలను, అధికారులను కలిసిన ఇప్పటి వరకు ఎవరు కూడా హాస్టల్ బిల్డింగ్ మంజూరు కోసం ఆలోచించే నాధుడే లేకున్నా పోయారని వాపోయారు.

అనంతగిరి జూనియర్ కళాశాల హాస్టల్ బిల్డింగ్ కోసం గత వైసిపి ప్రభుత్వం ఆలోచన చేయలేదు, అలాగే ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం కూడా చూసి చూడనట్టు వ్యవహరిస్తుందని ఏద్దేవా చేసారు.

ఈ ప్రభుత్వాలు పట్టించుకో కపోతే ఎవరు ఈ హాస్టల్ బిల్డింగ్ మంజూరుకు చొరవ చూపాలని చంటి బాబు డిమాండ్ చేశారు.

## జూనియర్ కళాశాల వసతి కోసం నిధులు కేటాయించకపోవడం కూటమి ప్రభుత్వం విఫలం..

### జై భారత్ నేషనల్ పార్టీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు బద్నాయిన చంటి బాబు డిమాండ్



అనంతగిరి నిజం చెపుతాం న్యూస్ ఏప్రిల్ 8:అల్లూరి జిల్లా అనంతగిరి మండలంలో ఒకే ఒక్క జూనియర్ కళాశాల ఉంది.ఈ కలశాల ప్రారంభమై దాదాపుగా 30 ఏళ్ళు దాటిన కళాశాలలో చదువుతున్న ఆదివాసి విద్యార్థులకు ఉండడానికి వసతి గృహం లేకపోవడం చాలా దారుణమని జై భారత్ నేషనల్ పార్టీ, అరకు పార్లమెంట్ అధ్యక్షులు బద్నాయిన చంటిబాబు అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూగతంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అనేక సార్లు ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్,ఐటిడిఏ, పిఓ గ్రీవెన్స్ లో హాస్టల్ బిల్డింగ్ కావాలని ఆర్జీలో పెట్టడం జరిగిందని నేటికీ పాలకులు కానీ అధికారి కూడా స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేసారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విద్య వ్యవస్థలో సమూలమైన మార్పులు తో పాటు ఎటువంటి లోటుపాట్లు లేకున్నా చూసుకుంటానని చెప్పడం జరిగిందని గుర్తు చేసారు.కానీ గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల విద్యార్థులతో చాలాసార్లు మండల హెడ్ క్వార్టర్ లో ర్యాలీలో చేశామన్నారు.ఎమ్మెల్యే,కూటమి నేతలను, అధికారులను కలిసిన ఇప్పటి వరకు ఎవరు కూడా హాస్టల్ బిల్డింగ్ మంజూరు కోసం ఆలోచించే నాధుడే లేకున్నా పోయారని వాపోయారు.అనంతగిరి జూనియర్ కళాశాల హాస్టల్ బిల్డింగ్ కోసం గత వైసిపి ప్రభుత్వం ఆలోచన చేయలేదు, అలాగే ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం కూడా చూసి చూడనట్టు వ్యవహరిస్తుందని ఏద్దేవా చేసారు.ఈ ప్రభుత్వాలు పట్టించుకో కపోతే ఎవరు ఈ హాస్టల్ బిల్డింగ్ మంజూరుకు చొరవ చూపాలని చంటి బాబు డిమాండ్ చేశారు.

## కమిషన్లకు అలవాటు పడి రిజర్వాయర్ల పేరా రాద్ధాంతం





### వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 08 (నిజం చెపుతాం)బుధవారం వనపర్తి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు.పాలమూరు రంగారెడ్డి లో ఒక భాగమైంది ఏదుల రిజర్వాయర్

2800 ఎకరాలలో రిజర్వాయర్ నిర్మాణం అయిందనీ ఆయన పేర్కొన్నారు.ఏదుల రిజర్వాయర్ వనపర్తి నియోజకవర్గంలో నిర్మాణం అయిందే తప్ప దాని నుంచి వనపర్తి నియోజకవర్గానికి సంబంధించిన ఒక్క ఎకరాకు కూడా నీళ్లు అందే పరిస్థితి లేదన్నారు.ముందు దీనికి సమాధానం చెప్పి తప్పు చేసినమని వనపర్తి అంబేద్కర్ చౌరస్తాలో ముక్కు నేలకు రాయాలని ఎమ్మెల్యే విమర్శించారు. ఒక్క ఎకరానికి నీళ్లు తీసుకోవచ్చు అని అబద్ధపు మాటలు చెప్పడం ఎంతవరకు సమంజసం కాదన్నారు.

నీళ్లు తీసుకునేందుకే రెగ్యులేటర్ ఏర్పాటు చేశామని చెప్పే నాయకులు రెగ్యులేటర్ దాని కింద ఉన్న బుద్ధారం రిజర్వాయర్ లో ఎత్తు ఎంత అని ఆయన ప్రశ్నించారు.రెగ్యులేటర్ ఏర్పాటు చేసిన వ్యక్తులు రిజర్వాయర్ ద్వారా ఇంత ఆయకట్టుకు సాగునీరు అందిస్తామని అలైట్మెంట్ ఎందుకు చేయలేదని ఆయన ప్రశ్నించారు.గొల్లపల్లి రిజర్వాయర్ అవసరం లేనప్పుడు 2015వ సంవత్సరంలో ఏదుల రిజర్వాయర్ నిర్మాణం తర్వాత 2016లో జీవో తీసుకువచ్చింది మీరు కాదా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. అందుకు సంబంధించి ఆర్వి అసోసియేషన్ వారి ద్వారా డ్రోన్ సర్వేలు నిర్వహించింది నిజం కాదా అని ఆయన అని ఆయన నిలదీశారు.సర్వేకు డబ్బులు సరిపోడం లేదని అంటే మరో నాలుగు కోట్లు సర్వే కేటాయించిన మీరు కాదా అని ఆయన అన్నారు.ఈ 20 రిజర్వాయర్లలో వనపర్తికి సంబంధించి గొల్లపల్లి రిజర్వాయర్ గోపాల్పేట, ఖిల్లా ఘణపురం రిజర్వాయర్, బుద్ధారం రిజర్వాయర్, బుద్ధారం స్టేజ్ 2 రిజర్వాయర్ , గట్లఖానాపురం రిజర్వాయర్, ఈ 6 రిజర్వాయర్లలో ఆరు నుంచి ఎనిమిది టిఎంసిల నీటి నిల్వ ఉ ంటుందని పేర్కొన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

ఈ విలేకరుల సమావేశంలో ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేన రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంల గోదాముకు కట్టుదిట్టమైన భద్రత

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 08 (నిజం చెపుతాం)బుధవారం ఆర్డివో కార్యాలయం వెనక ఉన్న ఈవీఎం గోదాము ను నెలవారీ తనిఖీల్లో భాగంగా ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి పరిశీలించారు. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా గోదాం వద్ద భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల భద్రతా



వ్యవస్థను పరిశీలించారు.కలెక్టర్ మాట్లాడుతూ ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు ఈవీఎం గోదామును తనిఖీ చేసి సమగ్ర నివేదికను సమర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో బుధవారం నెలవారి తనిఖీలు చేసినట్లు వివరించారు.తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉ న్నారు.

## ఇళ్ల గణనలో హెచ్ఎల్బీలు, బ్లాక్ల తయారీ కీలకం





### -ఆర్డీవో టి సుమ

పర్వతగిరి నిజం న్యూస్మండల పరిధిలో ఇళ్ల గణనను పారదర్శకంగా, కచ్చితత్వంతో నిర్వహించాలని ఆర్డీవో సుమ అధికారులకు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లకు దిశానిర్దేశం చేశారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా ఓటర్ జాబితా సవరణను వేగవంతం చేయాలని, బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించాలని సూచించారు. ఓటర్లు తమ వివరాలను సరిచూసుకుని సరైన సమాచారం అందించాలని కోరారు.ఇళ్ల గణనలో హౌస్ లిస్టింగ్ బ్లాక్స్ (నూదీ) తయారీపై ప్రత్యేకంగా మార్గనిర్దేశం చేశారు. గ్రామాలు, వార్డులను చిన్న చిన్న బ్లాక్‌లుగా విభజించి ప్రతి బ్లాక్‌కు ఎన్యూమరేటర్‌ను కేటాయించాలని సూచించారు. ప్రతి బ్లాక్‌లోని ఇళ్లను పూర్తిగా గుర్తించి యూనిక్ నంబర్లు కేటాయించాలని, ఖాళీ ఇళ్లు, వాణిజ్య భవనాలను కూడా నమోదు చేయాలని ఆదేశించారు.బ్లాక్ మ్యాప్‌లు స్పష్టంగా రూపొందించి, ఎలాంటి ఇల్లు మిస్ కాకుండా గణన చేపట్టాలని తెలిపారు. ప్రైమరీ షెడ్యూల్ (గూ) ద్వారా ప్రతి ఇంటి వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, ఆధార్, మొబైల్ సమాచారాన్ని ధృవీకరించాలని సూచించారు. కారోబార్స్ (జూ=ూదీూ=ూ) రిజిస్టర్‌లో బ్లాక్‌ల కేటాయింపు, పురోగతిని నమోదు చేసి పర్యవేక్షణ చేయాలని పేర్కొన్నారు.గణనలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, ప్రభుత్వ పథకాల సమర్థ అమలుకు ఖచ్చితమైన గణాంకాలు కీలకమని తెలిపారు.సమావేశంలో తహశీల్దార్ వెంకటస్వామి, ఎంపీడీఓ శంకర్, ఏపీవో సుశీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లి గుండ్ల తండాలో విషాదం

### ఆకలి తీర్చాల్సిన అన్నమే కాలయముడైంది

గూడూరు ప్రతినిధి ఏప్రిల్ 08 నిజం చెబుతాం గూడూరు మండలం దామరవంచ గ్రామం లో పిల్లిగుండ్ల తండా చెందిన బానోత్ బిచ్చ తండ్రి బద్రు, వయసు 54 సంవత్సరాలు అను అతడు వారి కుటుంబ సభ్యులందరితో కలిసి దుర్గమ్మ పండుగ అనంతరం నిన్న రాత్రి అన్నం తింటున్న క్రమంలో ఒక్కసారిగా గొంతులో అన్నం ఇరుక్కుపోయి ఊపిరాడకపోవడం వలన వెంటనే కుటుంబ సభ్యులు ప్రభుత్వఆసుపత్రి గూడూరుకి తీసుకురాగా, అక్కడ వైద్యులు పరీక్షించి అప్పటికే బిచ్చ మృతి చెందినారని చెప్పినాడు. ఇట్టి మృతి పై మృతుని కుమారుడు



బానోతు నరేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనైనది. ఎస్సై బి గిరిధర్ రెడ్డి తెలిపారు

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో..ఒక వ్యక్తికి 03 రోజుల జైలు శిక్ష

### ట్రాఫిక్ సిఐ బి. రాజేశ్వరరావు

రామగుండం ఏప్రిల్ 8, (నిజం న్యూస్)రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో .. డ్రంక్ఎడ్రైవ్ లో దొరికిన ముగ్గురిని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ గోదావరిఖని, వెంకటేష్ దుర్వ ముందు హాజరు పరుచగా..ఇద్దరికీ 4,000 రూ.జరిమానా విధించారు.ఒక వ్యక్తి కి,రెండవసారి పట్టుబడగా 03 రోజుల జైలు శిక్ష విధించారు.వీరిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించడం



జరిగింది.సీఐ మాట్లాడుతూ... వాహనం మద్యం తాగి వాహనం నడప రాదని నడిపినచో వారిపై చట్టరీత్యా చర్య తీసుకోవడం జరుగుతుంది . మరియు వాహనానికి సంబంధించిన పత్రములు మరియు టూ వీలర్ వెహికల్స్ నడిపేవారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని,మరియు రాంగ్ రూట్లో వెళ్లరాదని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, వాహనాన్ని అతివేగంగా నడప రాదని,సిఐ తెలియజేయడం జరిగింది.

## రామగుండం రైల్వే స్టేషన్‌లలో పోలీసుల విస్తృత తనిఖీలు





రామగుండం ఏప్రిల్ 8, (నిజం న్యూస్)నేరాల నియంత్రణ, గంజాయి అక్రమ రవాణా మరియు వినియోగం అరికట్టేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి ఆదేశాల మేరకు రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ సంధ్యారాణి ఆధ్వర్యంలో.. రామగుండం రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన తనిఖీలలో గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ పాల్గొన్నారు.యువత మరియు ప్రజల ఆరోగ్యానికి, ప్రాణాలకు హాని కలిగించే గంజాయి, మాదకద్రవ్యాల నియంత్రణలో భాగంగా రైల్వే స్టేషన్‌లో స్థానిక పోలీసులు,నార్కోటిక్ ట్రైనింగ్ స్నిఫర్ డాగ్, స్పెషల్ పార్టీ సిబ్బందితో కలిసి, ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు.రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు,పార్సెల్ సర్వీస్ కేంద్రాలు, మహారాష్ట్ర వైపు నుంచి వచ్చే ప్రయాణికులు ప్రయాణించే రైల్వే బోగీలు, అనుమానాస్పదంగా కనిపించే ప్రతి పార్సిల్, రవాణా బ్యాగులు, ప్రయాణికుల బ్యాగులను తనిఖీ చేశారు.గంజాయి, డ్రగ్స్ మరియు ప్రభుత్వం నిషేధించిన ఉ త్పత్తుల రవాణాను అరికట్టే క్రమంలో..రైల్వే స్టేషన్‌లలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఆకస్మిక తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు.మాదకద్రవ్యాల రవాణా,విక్రయాలు, గంజాయి పంటల సాగు చేసే వారిని గుర్తించి కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఇప్పటికే విక్రయదారులపై సస్పెక్ట్ షీట్లు ఓపెన్ చేసి,వారిపై నిరంతర నిఘా ఉంచుతున్నట్లు పేర్కొన్నారు.మంచిర్యాల జిల్లాకు మహారాష్ట్ర మరియు ఇతర ప్రాంతాల నుంచి రైల్వే మార్గం ద్వారా..గంజాయి రవాణా జరిగే అవకాశం ఉన్నందున విస్తృతంగా ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నట్లు ఏసీపీ తెలిపారు.ఈ తనిఖీలలో గోదావరిఖని వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం ఎస్ఐ సంధ్యారాణి, గోదావరిఖని వన్‌టౌన్ ఎస్ఐ రమేష్, అంతర్గం ఎస్ఐ వెంకట స్వామి,ఎస్టీపీసీ ఎస్ఐ లచ్చన్న,సర్కిల్ పోలీసులు,స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నారం షరీఫ్ గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్ గాడి పెల్లి మహేందర్

పర్వతగిరి నిజం న్యూస్ మండలంలోని అన్నారంషరీఫ్ గ్రామంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారి ఆదేశాలతో టీజీఎస్ స్కీం కింద 5 లక్షల రూపాయల సిసి రోడ్డు పనులు ప్రారంభం ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాడి పెల్లి మహేందర్ ఉపసర్పంచ్ గొడుగు ఏకాంత సీనియర్ కాంగ్రెస్ నాయకులు గొడుగు బిక్షపతి గ్రామ పార్టీ అధ్యక్షులు గొడుగు రమేష్ గారు వార్డు మెంబర్స్ భాష బోయిన రామకృష్ణ దొంత మాల పవన్ కళ్యాణ్ గాడి పెల్లి రాజబాబు సురా సాయిమల్లు కొండేటి రామచందర్ మోటపోతుల సుదర్శనం డాక్టర్ బాబు రామ్మూర్తి శేషయ్య గ్రామ కార్యదర్శి అల్లావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు



# గర్భిణీలు ఆరోగ్య రక్షణ ప్రభుత్వ ప్రాధాన్యత. ఎంఎల్ఏ.

**తల్లి ఆరోగ్యంతోనే బిడ్డకు ఆరోగ్యం ,జిల్లా కలెక్టర్ .**

**శుక్రవారం జిల్లా కేంద్రంలో ఆయుష్ ఉచిత మెడికల్ క్యాంప్.**

**మత్స్యకారులకు ఉచిత రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్.**

**గర్భస్థ పిండ లింగార్చన పరీక్ష చట్ట నిత్య నేరం, వైద్య అధికారి.**

**జిల్లా ఆస్పత్రి పారిశుధ్యం పై ఎం ఎల్ ఏ సీరియస్.**

**వైద్య విద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత.**

**ఎమ్ ఎల్ ఏ.**

భూపాలపల్లి, మహాదేవపూర్: ఏప్రిల్ 8 (నిజం న్యూస్) గర్భిణీ స్త్రీలు మరియు బాలింతల ఆరోగ్య పరిరక్షణ కొరకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని అన్నారు శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు. ప్రజా పరాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన , సేఫ్ మదర్ డే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సేఫ్ మదర్ డే కార్యక్రమం ద్వారా గర్భధారణకు ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వైద్య పరీక్షల పై అవగాహన పెంపొందిస్తుందని పేర్కొన్నారు, గర్భధారణ అనంతరం వైద్య సేవలు పోషక విలువలు కలిగిన ఆహారం, జన్మించిన శిశువు తల్లి పాలు అందించడం ద్వారా బిడ్డ ఆరోగ్యంగా ఉండడానికి దోహదపడుతుందని అన్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి కార్పొరేట్ స్థాయికి ఎదిగేలా తీసుకు వెళ్లడం జరుగుతుందని, త్వరలో ఎంఆర్ఐ యంత్రాన్ని కూడా ప్రారంభిస్తామని వెల్లడించారు శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు.

## తల్లి ఆరోగ్యంతోనే బిడ్డకు ఆరోగ్యం ,జిల్లా కలెక్టర్.

సేఫ్ మదర్స్ డే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, తల్లి బిడ్డ ఆరోగ్యంతో ఉండడం ద్వారా ఆరోగ్యవంతమైన కుటుంబం మరియు సమాజ నిర్మాణానికి సాధ్యమవుతుందని అన్నారు, గర్భ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు అవసరమైన వైద్య పరీక్షల పై అవగాహన కల్పించడం సేఫ్ మదర్ డే ముఖ్య ఉద్దేశం అని కలెక్టర్ తెలిపారు, హెల్త్ వీక్ కార్యక్రమం ద్వారా ఆశ వర్కర్లు మరియు అలాగే వైద్యులు గ్రామీణ స్థాయి ప్రజల వరకు ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని సూచించారు, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం తో హెల్త్ వీక్, సేఫ్ మదర్స్ డే కార్యక్రమాలు కీలకపాత్ర పోషిస్తాయని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.

## శుక్రవారం జిల్లా కేంద్రంలో ఆయుష్ ఉచిత మెడికల్ క్యాంప్.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, శుక్రవారం 10వ తేదీ రోజున జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలోని డి ఈ సి భవనంలో, ఆయుష్ డైరెక్టర్ డాక్టర్ శ్రీకాంత్ బాబు మరియు రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ప్రమీల దేవి, ఆదేశాల తో ఉచిత ఆయుష్, ఆయుర్వేదిక్ యునాని హోమియోపతి మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఆయుష్ వైద్య అధికారి డాక్టర్ తనూజ రాణి తెలిపారు. ఉదయం 6:30 నుండి, 7:30 వరకు ఇల్లందులో యోగా శిబిరం నిర్వహించడం జరుగుతుందని. ఈ ఆయుష్ క్యాంపులో దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధించి ఆర్థరైటిస్ గ్యాస్ట్రిక్ సమస్యలు కిడ్నీ సంబంధిత వ్యాధులు శర్మ వ్యాధులు రక్తపోటు మధుమేహం వంటి వ్యాధులకు ఉచితంగా చికిత్స అందించడంతోపాటు, మందులను అందించడం జరుగుతుందని జిల్లా ప్రజలు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయుష్ వైద్య అధికారి తనుజరాణి కోరడం జరిగింది.

## మత్స్యకారులకు ఉచిత రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్.

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని నృత్యకారుడు మత్స్య కార్మికులు అలాగే మత్స్య రైతులు, జాతీయ మత్స్య అభివృద్ధి మరియు ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం లో భాగంగా, డిజిటల్ ఓటర్లు తమ వివరాలను నమోదు చేసుకొని, రిజిస్టర్ సర్టిఫికెట్ పొందాలని జిల్లా అధికారి, విజయ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో మత్స్య కారులకు సంబంధించి, చేపల పెంపకం అలాగే చేపల అమ్మకం ఫుడ్ ప్రాసెసింగ్, చేపల వృత్తిపై ఆధారపడిన ఇతర వివరాలు నమోదు చేసుకొని, ఆధార్ కార్డు తో పాటు మొబైల్ నెంబర్ సభ్యుని బ్యాంక్ ఖాతా వివరాలు చేపల వృత్తి కు సంబంధించిన ధ్రువీకరణ పత్రంతో, ఎన్ ఎఫ్ డి పి. డి ఓ ఎఫ్. జి ఓ వి. ఇన్ హోటల్లో వివరాలు నమోదు చేసి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ పొందగలరని, యొక్క సర్టిఫికెట్ పొందిన మత్స్యకారులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించి అనేక పథకాలకు అర్హత పొంది, లబ్ధి పొందుటకు ఉపయోగపడుతుందని తెలిపారు.

## గర్భస్థ పిండ లింగార్చన పరీక్ష చట్ట నిత్య నేరం, వైద్య అధికారి.

లింగ నిర్ధారణ చట్టనిత్య నేరమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ తెలిపారు బుధవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో గర్భ స్థానం పిండ లింగ నిర్ధారణ నిరోధక చట్టం పిసిపి ఎన్డిటి యాక్ట్ అమలుపై జిల్లా సలహా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య అధికారి స్కానింగ్ కేంద్రాల్లో ఇలాంటి పరీక్షలు నిర్వహిస్తే పదివేల జీరిమానాతో పాటు జైలు శిక్ష విధించబడుతుందని హెచ్చరించారు, జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలకు ఈ సూచన తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు, స్కానింగ్ కేంద్రాల్లో వైద్యుల వివరాల నమోదు చేయాలని, గర్భిణీ స్త్రీలకు సంబంధించి వసతులు స్కానింగ్ సెంటర్లలో ఏర్పాటు చేయాలని. లింగ నిర్ధారణకు సంబంధించి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని. లింగ నిర్ధారణ పై ప్రత్యేక అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు జిల్లా వైద్య అధికారి మధుసూదన్. ఈ కార్యక్రమంలో పిఓ డాక్టర్ శ్రీదేవి డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ దేవేందర్ డాక్టర్ సుధాకర్ డాక్టర్ సంధ్య ఎన్జీవో ప్రతినిధి శ్యాంప్రసాద్ డెమో శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆస్పత్రి పారిశుధ్యం పై ఎం ఎల్ ఏ సీరియస్.



జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న అస్తవ్యస్త పరిస్థితులపై భూపాలపల్లి శాసనసభ్యుడు గండ్ర సత్యనారాయణ రావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఆగ్రహించారు. బుధవారం రోజు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాలను సందర్శించి సమగ్ర పరిశీలన చేశారు అనంతరం ఆసుపత్రిలోని ల్యాబ్ ఎంఆర్ఐ అవుట్ పేషంట్ గదులను పరిశీలించారు. వైద్య సేవలను అడిగి తెలుసుకోవడం జరిగింది. అత్యంత సమయంలో రోగులకు ఇబ్బంది కలుగుతుందని వైద్యులు తెలుపగా 15 బెడ్లను నిర్మాణం చేపడతామని వాటికి సంబంధించిన ప్లానింగ్ అంచనా తయారు చేసి ఇవ్వాలని పి జి ఎం ఐ డి సి అధికారి లకు ఆదేశించారు అనంతరం ఆసుపత్రి ల్యాబ్ను పరిశీలించి అన్ని రకాల పరికరాలు అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్యం సరిగా లేకపోవడంతో వార్డులు మరియు పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం గమనించిన శాసనసభ్యుడు గంట సత్యనారాయణ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బంది సమయపాలన పాటించకపోవడం విధుల్లో నిర్లక్ష్యం చేయడంతో అసంతృప్తి వ్యక్తం చేస్తూ, వైద్యంపై నిర్లక్ష్యం సహించేది లేదని హెచ్చరించారు. పేద ప్రజలకు వైద్య సదుపాయంలో ఎలాంటి జాప్యం మరియు వైద్యుల నిర్లక్ష్యం సహించేది లేదని, కఠిన చర్యలు అమలు చేస్తామని స్పష్టం చేశారు ఎంఎల్ఏ, అనంతరం ఆసుపత్రిలోని క్యాంటీన్లో శాసనసభ్యుడు గండ్ర సత్యనారాయణ రావు అలాగే జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, క్యాంటీన్లోని టిఫిన్ సెంటర్లో తయారుచేసిన వంటలను తిని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమరయ్య గౌడ్ అదనపు కలెక్టర్ విజయలక్ష్మి జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ రాజేంద్రప్రసాద్ వైద్య సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## వైద్య విద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత.

ఎమ్ ఎల్ ఏ.

ప్రభుత్వం వైద్య మరియు విద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, బుధవారం జిల్లా కలెక్టర్ తో కలిసి జంగేడు గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాల, ప్రహరీ గోడ, మౌలిక వసతుల కల్పన కోసం 38 లక్షల వ్యయంతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజకవర్గంలోని జంగేడు ఘన్పూర్ రేగొండ టేకుమట్ల మండలాల్లో ఉన్న కస్తూరిబా గాంధీ గురుకుల అభివృద్ధికి రెండు కోట్ల 38 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. వేసవి సెలవులు పూర్తయి తిరిగి పాఠశాల ప్రారంభానికి అన్ని వసతుల నిర్మాణ పనులు పూర్తయి అందుబాటులోకి వస్తాయని తెలిపారు శాసనసభ్యులు. వచ్చి విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే యూనిఫాం మరియు పాఠ్య పుస్తకాలు, అందుబాటులో తీసుకురావడం జరుగుతుందని అన్నారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పిస్తూ మెనూ ప్రకారం ప్రతిరోజు నాణ్యమైన భోజనం అందించడం జరుగుతుందని తెలిపారు వచ్చే విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలకు యూనిఫామ్ మరియు పుస్తకాలు అలాగే షూస్ లను అందజేయనున్నట్లు తెలిపారు విద్యార్థులు కష్టం తూ కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు.

# అర్ధరాత్రి అక్రమంగా కూల్చివేతలకు అడ్డాగా రామగుండం..

**ప్రజలకు అండగా బిఆర్ఎస్ నిలుస్తుంది..**

**బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నేత వ్యాల్ల హరీష్ రెడ్డి**

రామగుండం ఏప్రిల్ 8, (నిజం న్యూస్)గత రెండు రోజుల క్రితం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో..సామాన్య కుటుంబం జీవనోపాధికై తమ దగ్గర ఉన్న ఆస్తిపాస్తులు అమ్ముకొని వ్యాపారం చేసుకుంటుంటే అక్రమ కట్టడాలని మున్సిపల్ అధికారులు సింగరేణి స్థలమని సింగరేణి అధికారులు చలో కూల్చేయండి నేను చూసుకుంటా అని ఎమ్మెల్యే అర్ధరాత్రి కూల్చివేతలు చేస్తే.. సహించేది లేదని, ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడుతున్నాం. న్యాయస్థానంలోనే తేల్చుకుంటామని,ఎదురు నిలిచిన అభాగ్యురాలు కుటుంబానికి మేమున్నామని అండగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హరీష్ రెడ్డి బుధవారం సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా..హరీష్ రెడ్డి మాట్లాడుతూ...రాష్ట్రంలో నెంబర్ ప్లేట్లు లేని బుల్డోజర్ వ్యవస్థతో రేవంత్ రెడ్డి పేదల ఇండ్లు కూలుస్తున్నారని రామగుండంలో రాజ్ ఠాకూర్ అక్రమ చట్టం పేరుతో పోలీసులను అడ్డుపెట్టుకొని,అర్ధరాత్రి నెంబర్ ప్లేట్లు లేని జెసిబి లతో పేద,మధ్యతరగతి చిరు వ్యాపారులను రోడ్డున పడేస్తూ..వారి సముదాయాలను కూల్చుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యానికి విలువలు లేకుండా ఒకపక్క రామగుండం నగరం అభివృద్ధి అంటూ..కూల్చి వేతలకు శ్రీకారం చుట్టి,వేలాది మందిని బజారున పడేశాడని,అన్ని విధాలుగా న్యాయ చట్టబద్ధంగా ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్మించుకున్న వ్యాపార







సముదాయాన్ని కూల్చడానికి మీరు ఎవరని ప్రశ్నించారు.న్యాయ వ్యవస్థను కూడా కించపరిచే విధంగా చేస్తున్న మీ చర్యలను ప్రజాక్షేత్రంలో మీరు చేస్తున్న అరాచకాలను ఎండా కడతామని హెచ్చరించారు.గుర్తు తెలియని వ్యక్తులు నెంబర్ ప్లేట్ లేని జెసిబి వాహనాలతో ఎక్కడైనా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కూల్చి వేతలకు దిగితే వారిని తరిమి కొట్టండి.మీకు అండగా బిఆర్ఏస్ పార్టీ న్యాయబద్ధంగా.. పోరాడేందుకు నిలుస్తుందని పేర్కొన్నారు.ప్రజలు ఇకనైనా అన్యాయాన్ని ఎదిరిస్తూ అక్రమాలను నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. పోలీసులు చట్టబద్ధంగా ప్రజలకు రక్షణ కల్పించాల్సింది పోయి..గుర్తు తెలియని వ్యక్తులకు కాపలా కాయడమేంటని ప్రజా పౌరులుగా స్వేచ్ఛాయుత వాతావరణంలో నడుచుకునే హక్కు ప్రతి పౌరుడికి ఉందని, అలాంటిది తమ కార్యకర్తలపై అమానుషంగా వ్యవహరిస్తూ...చేయి చేసుకోవడం,ఫోన్ లాక్కోవడం భారత న్యాయ శిక్షాస్మృతి ప్రకారం సంబంధిత అధికారులపై చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.నగరాన్ని అద్భుతంగా సుందరీకరిస్తాం వ్యాపార అభివృద్ధికి కృషి చేస్తామని ప్రగల్భాలు పలికే ఎమ్మెల్యే ఈ ప్రాంత వ్యాపారుల సముదాయాలు కూల్చి,ఇతర ప్రదేశాలకు వెళ్లేలా చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ఒకపక్క ఈ ప్రాంతం తీవ్ర కాలుష్య కూరల్లో చిక్కుకుందని అందులో నుండి బయటపడేందుకు ఈ ప్రాంతంలో గ్రీన్ బెల్ట్ ఏర్పాటు చేసి ప్రజలను రక్షించాల్సిన నాయకులు,మరింత కాలుష్యం కోరల్లో చిక్కుకునేలా బొగ్గు ఆధారిత పరిశ్రమలు తీసుకువచ్చేందుకు చేస్తున్న ప్రయత్నాలను ఎండ గడతామని ప్రజలతో కలిసి, కాలుష్య కోరల్లో చిక్కుకునే బొగ్గు ఆధారిత పరిశ్రమలు రాకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం కెసిఆర్ నాయకత్వంలో.. రాబోతుందని అప్పుడు కొంతమంది అరాచక పాలనకు సహకరించిన అధికారులపై చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని హెచ్చరించారు. బాధితుల పక్షాన ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ.. ప్రజాస్వామ్యబద్ధంగా ఉంటామని ప్రజలు కలిసి రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో..మాజీ కో ఆప్షన్ సభ్యురాలు తస్నీమ్ భాను,బొబ్బిలి సతీష్ యువజన విభాగం అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, అల్లీగణేష్,నడిపెల్లి సాయి,పోయిల రవి, కడమండ శ్రీహరి,కొండా సురేష్,జీనత్ తదితరులు పాల్గొన్నారు.

# లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఇంచార్జ్ ఎంఈఓ, స్కూల్ అసిస్టెంట్

గూడూరు ప్రతినిధి ఏప్రిల్ 08 నిజం చెబుతాం గూడూరు మండలం అయోధ్యపురం గ్రామంలో అవినీతి ఘటన వెలుగులోకి వచ్చింది. పదవీ విరమణ పొందబోతున్న ఓ ఉపాధ్యాయుడి నుండి రూ. 15,000 లంచం స్వీకరిస్తూ ఇంచార్జ్ ఎంఈఓ రవికుమార్, అలాగే స్కూల్ అసిస్టెంట్ చంద్రమౌళి అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు పట్టుబడ్డారు.సమాచారం ప్రకారం, సంబంధిత ఉపాధ్యాయుడి సేవలకు సంబంధించిన ఫైల్ పనులు పూర్తి చేయడానికి ఈ ఇద్దరు అధికారులు లంచం డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. బాధిత ఉపాధ్యాయుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో వారు ప్రణాళికాబద్ధంగా ట్రాప్ నిర్వహించారు. ఈ ట్రాప్‌లో భాగంగా, లంచం తీసుకుంటున్న సమయంలోనే ఇద్దరినీ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.ఈ ఘటనలో రవికుమార్, చంద్రమౌళిని అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు, కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. వారిని ఏసీబీ కోర్టులో





హాజరుపరచనున్నట్లు ఏసీబీ డీఎస్పీ సాంబయ్య తెలిపారు.ఇదిలా ఉండగా, మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ ప్రధాన కార్యాలయ పనితీరుపై కూడా ఇటీవల పలు ఆరోపణలు వినిపిస్తున్నాయని స్థానిక వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో సంబంధిత విభాగంలో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవహారం అవసరమని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

ఈ సంఘటనతో విద్యాశాఖలో అవినీతి మరోసారి బహిర్గతమవగా, సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# నర్సంపేట రాంనగర్ కాలనీ అంగన్‌వాడి కేంద్రం లో ప్రత్యేక కార్యక్రమం

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఏప్రిల్ 8(నిజం న్యూస్ )నర్సంపేట రాంనగర్ కాలనీలోని అంగన్‌వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలు మరియు చిన్న పిల్లల కోసం ప్రత్యేక సేవల కార్యక్రమం వి జ య ం వ ం త ం గా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వివిధ సూచనలు ఇచ్చారు.కౌన్సిలర్లు ముఖ్యంగా పేర్కొన్న అంశాలు:గర్భిణీ స్త్రీలు అంగన్‌వాడి కేంద్రంలోనే భోజనం చేయడం.పోషకాహారం లోపం లేకుండా అందించడం.




బాలామృతాన్ని (పోషకాహార పౌడర్) ఉపయోగించడం.చిన్న పిల్లల కోసం స్కూల్, ఆట వస్తువులు, బాత్రూమ్ సౌకర్యాలు ఏర్పాటు చేయడం.30వ వార్డు కౌన్సిలర్ మరియు అంగన్‌వాడి చైర్మన్ మాదాసి రవి, ఎమ్మెల్యేతో సంప్రదించి, పిల్లలకు ఆట వస్తువులు అందిస్తామని ప్రకటించారు.కేంద్రంలో అంగన్‌వాడి టీచర్ బత్తిని శిరీష నలుగురి కౌన్సిలర్లు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో 30వ వార్డు కౌన్సిలర్ మాదాసి రవి, కౌన్సిలర్ వేల్పుల శ్రీలత, 23వ వార్డు కౌన్సిలర్ వేముల సంధ్య, 22వ వార్డు కౌన్సిలర్ బాణాల ప్రసన్న శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం అవసరం

**-- ఆర్డీఓ సుమ**

పర్వతగిరి నిజం న్యూస్ మండలంలో రెవిన్యూ సేవలను వేగవంతంగా అందిస్తూ, ప్రజల సమస్యలను ఆలస్యం చేయకుండా తక్షణమే పరిష్కరించాలని ఆర్డీఓ టి.సుమ పేర్కొన్నారు. బుధవారం ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక (99 రోజుల యాక్షన్ ప్లాన్)లో భాగంగా మండల తహశీల్దార్ కార్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న ఫైళ్లు, పట్టాదారు పాస్ పుస్తకాల జారీపై సమీక్ష నిర్వహించారు. పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి, ప్రజలు కార్యాలయానికి పలుమార్లు రావాల్సిన అవసరం లేకుండా



చూడాలని సూచించారు.భూ భారతి దరఖాస్తులు, భూ సంబంధిత సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఆదేశించారు. పట్టాదారు పుస్తకాల జారీ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి, అర్హులైన రైతులకు ఆలస్యం లేకుండా అందించాలని తెలిపారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సమన్వయంతో పనిచేయాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. అనంతరం కార్యాలయ ఆవరణలో రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటస్వామి,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఇంచార్జ్ ఎంఈఓ, స్కూల్ అసిస్టెంట్

స్టేట్ బ్యూరో ఏప్రిల్ 8 (నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం అయోధ్యపురం గ్రామంలో అవినీతి ఘటన వెలుగులోకి వచ్చింది. పదవీ విరమణ పొందబోతున్న ఓ ఉపాధ్యాయుడి నుండి రూ.15,000 లంచం స్వీకరిస్తూ ఇంచార్జ్ ఎంఈఓ రవికుమార్, అలాగే స్కూల్ అసిస్టెంట్ చంద్రమౌళి అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు పట్టుబడ్డారు.సమాచారం ప్రకారం, సంబంధిత ఉపాధ్యాయుడి సేవలకు సంబంధించిన ఫైల్ పనులు పూర్తి చేయడానికి ఈ ఇద్దరు అధికారులు లంచం డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. బాధిత ఉపాధ్యాయుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో వారు




ప్రణాళికాబద్ధంగా ట్రాప్ నిర్వహించారు. ఈ ట్రాప్‌లో భాగంగా, లంచం తీసుకుంటున్న సమయంలోనే ఇద్దరినీ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.ఈ ఘటనలో రవికుమార్, చంద్రమౌళిని అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు, కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. వారిని ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్నట్లు ఏసీబీ డీఎస్పీ సాంబయ్య తెలిపారు.ఇదిలా ఉండగా, మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ ప్రధాన కార్యాలయ పనితీరుపై కూడా ఇటీవల పలు ఆరోపణలు వినిపిస్తున్నాయని స్థానిక వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో సంబంధిత విభాగంలో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవహారం అవసరమని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.ఈ సంఘటనతో విద్యాశాఖలో అవినీతి మరోసారి బహిర్గతమవగా, సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# జయశంకర్ బడి బాట కార్యక్రమం




వేలేరు ఏప్రిల్ 8(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా వేలేరు మండలంలోని ఫైలట్ ప్రాజెక్టు గ్రామం శాలపల్లి బుధవారం రోజున జయశంకర్ బడి బాట కార్యక్రమంలో నేటి విద్యార్థులే రేపటి భావిభారత పౌరులు అవ్వాలనే సంకల్పం తో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన విద్యా సంస్కరణలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో కూడా ఆంగ్ల భాష మాధ్యమాన్ని ప్రవేశపెట్టి నిరుపేద విద్యార్థులకు విద్యని అందించి మట్టిలో మాణిక్యాలుగా తీర్చి దిద్దాలనే కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల బోధనా సిబ్బంది ఆహ్వానం మేరకు పాల్గొన్న ఫైలట్ గ్రామపంచాయతీ గ్రామ సర్పంచ్ కూరపాటి అశోక్, ఉప సర్పంచ్ ఎర్రగోల్ల రమేష్ ,సమన్వయ కర్త పోతారబోయిన సతీష్ ,మాజీ ఉపసర్పంచ్ అదరి వెంకన్న యాదవ్,గ్రామ ముఖ్యులు కూరపాటి సంపత్,ఆదరకుమార్ విద్యార్థిని విద్యార్థులు కలిసి పాల్గొన్న ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అందరూ ప్రభుత్వం అందించే నాణ్యమైన విద్యని పొందడానికి ప్రతి తల్లితండ్రులు తమ పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అశోక్ గ్రామస్తులకు పిలుపునిచ్చారు.

# మౌలిక వసతులతో సుపరిపాలన అందిస్తున్న, సర్పంచ్.

**నూతన తహసిల్దార్ కు సన్మానించిన పాలకవర్గం.**

**గర్భిణీ స్త్రీలు వేసవి కాలంలో జాగ్రత్తలు తప్పనిసరి.**

**నూతన వధువు వరులకు ఆశీర్వదించిన సర్పంచ్.**

మహాదేవపూర్, భూపాలపల్లి: ఏప్రిల్ 8 (నిజం న్యూస్) గ్రామ అభివృద్ధి మౌలిక వసతుల కల్పన తమ లక్ష్యంగా పంచాయితీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ నెరవేర్చడమే లక్ష్యంగా,సర్పంచ్ హసీనా అక్బర్ ఖాన్ సుపరిపాలన అందిస్తూ, గ్రామస్తుల హృదయాలను గెలుచుకోవడంలో వెనుకడుగు వేయకుండా, తమ ఓటు వృధా పోలేదు, నమ్మకంతో ఎన్నుకున్న సర్పంచ్ అభ్యర్థి, స్వచ్ఛమైన పాలన అందించడంలో గత మూడున్నర నెలలుగా, గ్రామ అభివృద్ధి ప్రజలకు మౌలిక వసతుల కల్పన అందించడంలో, సర్పంచ్ హసీనా అక్బర్ ఖాన్ పనితీరు శభాష్ అనిపించుకునేలా అని అంటున్నారు, మహా గ్రామ ప్రజలు, బుధవారం రోజు ఒకటవ వార్డులో మంచినీటి కొరత, పరిష్కారం కై వాగ్దాన ఇచ్చిన సర్పంచ్, వేసవికాలంలో మంచినీటి ఇబ్బందులు తలెత్తకుండా వార్డు సభ్యులకు సురక్షిత మంచినీరు అందించుటకు, కొత్త మోటర్ ను ఏర్పాటు చేసి, ఒకటవ వార్డ్ ప్రజలకు మంచినీటి సమస్య లేకుండా చేయడం. గ్రామంలోని 14 వార్డుల్లో వార్డు సభ్యులు, ఉప సర్పంచ్,ఆయా వార్డుల్లో సమస్య లపై, ముందస్తు అప్రమత్తం తో సర్పంచ్ పర్యవేక్షణ తో, సమస్యల పరిష్కారం కై తక్షణ చర్యలు తీసుకుంటూ, వార్డుల్లో మౌలిక వసతుల కల్పన ఏర్పాటుకు, నిరంతర పర్యవేక్షణతో గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళుతున్న క్రమంలో, గ్రామ ప్రజలు సర్పంచ్ హసీనా అక్బర్ ఖాన్ తో పాటు పాలకవర్గానికి అభినందించక తప్పడం లేదు. మంచినీటి కొరతను తీర్చిన సర్పంచ్ మరియు పాలకవర్గానికి ఒకటవ వార్డు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీజ, వార్డ్ సభ్యులు నల్లపూగ సమ్మయ్య, మహమ్మద్ బిన్ అలీ, చీర్లవంచ చంద్రశేఖర్, మహమ్మద్ నయుమ్, ఆస్ రార్ ఖురైషి, గడ్డం స్వామి, లావణ్య, బల్ల పద్మ, పంచాయతీ కార్యదర్శి కల్పన గ్రామ పంచాయతీ సిబ్బంది, ఒకటవ వార్డు పెద్దలు లింగాల రామయ్య ధర్మయ్య రామ్దాస్ మెరుగు లక్ష్మణ్, తో పాటు ఇతర వార్డ్ ప్రజలు ఉన్నారు.

**నూతన తహసిల్దార్ కు సన్మానించిన పాలకవర్గం.**

తాసిల్దార్ కార్యాలయంలో నూతనంగా మండల తాసిల్దార్ గా సత్యనారాయణ స్వామి బాధ్యతలు స్వీకరించడంతో, బుధవారం రోజు స్థానిక సర్పంచ్ హసీనా అక్బర్ ఖాన్ తోపాటు పంచాయితీ పాలకవర్గం, నూతన తహసిల్దార్ కు శాలువతో సత్కరించి సన్మానించడం జరిగింది. అనంతరం సర్పంచ్ నూతన తాసిల్దార్ కు, స్థానికంగా ఉన్న పలు రెవెన్యూ సమస్యలను, వారి దృష్టికి తీసుకురావడం జరిగింది. విద్యార్థుల ధ్రువీకరణ పత్రాలు, ప్రభుత్వ పథకాలకు అవసరమయ్యే లబ్ధిదారుల, నివాసం మరియు కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాల జాప్యం, ప్రభుత్వ భూముల ఆక్రమణ అలాగే భూ వివాదాలకు సంబంధించి, పరిష్కారాల విషయంలో న్యాయపరమైన ఆదేశాల జారీ లాంటి విషయాలను నూతన తహసిల్దార్ కు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ పాలకవర్గం ఉన్నారు.

**గర్భిణీ స్త్రీలు వేసవి కాలంలో జాగ్రత్తలు తప్పనిసరి.**

గర్భిణీలు వేసవి కాలంలో ఉష్ణోగ్రత కారణంగా వచ్చే ప్రమాదాలతో అప్రమత్తంగా ఉండి తక్షణమే వైద్య సహాయాన్ని తీసుకోవాలని అన్నారు సర్పంచ్ హసీనా అక్బర్ ఖాన్. బుధవారం రోజు మండల కేంద్రంలోని ఎనిమిదవ అంగన్వాడి కేంద్రంలో సురక్షితమైన మాతృత్వ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, గర్భిణీలకు పౌష్టిక ఆహార పదార్థాలను అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, వైద్యుల సూచన మేరకు ప్రసవాంతర సంరక్షణ విషయంలో వైద్యుల సహాయాన్ని వారు ఇచ్చిన ఆదేశాలను పాటిస్తూ, తల్లి బిడ్డలు వేసవి కాల ఉష్ణోగ్రత ప్రభావానికి వచ్చే ప్రమాదాల నుండి బయటపడి, ఆరోగ్యమైన సమాజ




నిర్మాణం కొరకు కృషి చేయాలని అన్నారు. అలాగే వైద్యులు గర్భిణీ మరియు బాలింతలకు సంబంధించి, వారి ఆరోగ్య రక్షణ కొరకు పలు సూచనలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, వార్డ్ సభ్యురాలు లావణ్య వైద్యులు మరియు ఆశా వర్కర్లు అంగన్వాడి టీచర్ వివో తో పాటు ఆరోగ్యలక్ష్మి కమిటీ, సభ్యులు వార్డులోని గర్భిణీ స్త్రీలు అలాగే బాలింతలు పాల్గొనడం జరిగింది.

**నూతన వధువు వరులకు ఆశీర్వదించిన సర్పంచ్.**

మహాదేవపూర్ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రాచర్ల మురళి, గారి మనుమరాలి వివాహ కార్యక్రమంలో సర్పంచ్ హసీనా అక్బర్ ఖాన్ తో పాటు ఉపసర్పంచ్ శ్రీజ లు పాల్గొని, నూతన వధువు వరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించడం జరిగింది. అలాగే కుటుంబ సభ్యులకు వధువు వరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ నూతన వధువు వరులకు ఆశీర్వదించడం, శుభకార్యానికి హాజరు కావడంతో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రాచర్ల మురళి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, అలాగే వివాహానికి హాజరైన, బంధుమిత్రులు సర్పంచ్ ఉప సర్పంచ్ పాల్గొని వధువు వరులకు ఆశీర్వదించడంతో, హర్షం వ్యక్తం చేశారు.

# జిల్లా 108 మేనేజర్ భరత్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించిన సిబ్బంది

**ప్రమాదాల్లో ప్రాణాలను కాపాడే సేవలను ముందుండి నడిపిస్తున్న మేనేజర్ భరత్**



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఏప్రిల్ 8(నిజం న్యూస్ )జిల్లా అత్యవసర వైద్య సేవలను మరింత మెరుగుపరచడానికి నిరంతరం కృషి చేస్తూ, ప్రజలకు వేగవంతమైన మరియు నాణ్యమైన 108, 102 అత్యవసర సేవలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న జిల్లా 108 మేనేజర్ భరత్ గారి పుట్టినరోజు వేడుకలను, జిల్లాలోని 108 సిబ్బంది ఘనంగా నిర్వహించారు.భరత్ గారి నేతృత్వంలో వరంగల్ జిల్లాలో అత్యవసర సేవలు గణనీయమైన పురోగతి సాధించాయని, సిబ్బంది ఏకగ్రీవంగా పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు వేగంగా స్పందించే సేవలను మరింత బలోపేతం చేయడానికి భరత్ గారు చేస్తున్న పర్యవేక్షణ, మార్గదర్శకతను సిబ్బంది ప్రత్యేకంగా ప్రశంసించారు.ఈ సందర్భంగా 108 సిబ్బంది అందరూ కలిసి భరత్ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.జిల్లా అత్యవసర సేవలు మరింత అభివృద్ధి చెందాలని, భరత్ గారు ఆరోగ్యం, ఆయురారోగ్యాలతో ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని కోరుకున్నారు.వేడుకలో పాల్గొన్న సిబ్బంది, 108 సేవల ద్వారా ప్రజలకు మరింత సత్వర, సమర్థవంతమైన సేవలు అందించేందుకు తమ కృతనిశ్చయాన్ని పునరుద్ఘాటించారు.

# నర్సంపేట రాంనగర్ కాలనీ అంగన్‌వాడి కేంద్రం లో ప్రత్యేక కార్యక్రమం



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఏప్రిల్ 8(నిజం న్యూస్ )నర్సంపేట రాంనగర్ కాలనీలోని అంగన్‌వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలు మరియు చిన్న పిల్లల కోసం ప్రత్యేక సేవల కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వివిధ సూచనలు ఇచ్చారు.కౌన్సిలర్లు ముఖ్యంగా పేర్కొన్న అంశాలు:గర్భిణీ స్త్రీలు అంగన్‌వాడి కేంద్రంలోనే భోజనం చేయడం.పోషకాహారం లోపం లేకుండా అందించడం.బాలామృతాన్ని (పోషకాహార పౌడర్) ఉపయోగించడం.చిన్న పిల్లల కోసం స్కూల్, ఆట వస్తువులు, బాత్రూమ్ సౌకర్యాలు ఏర్పాటు చేయడం.30వ వార్డు కౌన్సిలర్ మరియు అంగన్‌వాడి చైర్మన్ మాదాసి రవి, ఎమ్మెల్యేతో సంప్రదించి, పిల్లలకు ఆట వస్తువులు అందిస్తామని ప్రకటించారు.కేంద్రంలో అంగన్‌వాడి టీచర్ బత్తిని శిరీష నలుగురి కౌన్సిలర్లు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో 30వ వార్డు కౌన్సిలర్ మాదాసి రవి, కౌన్సిలర్ వేల్పుల శ్రీలత, 23వ వార్డు కౌన్సిలర్ వేముల సంధ్య, 22వ వార్డు కౌన్సిలర్ బాణాల ప్రసన్న శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా.. ప్రతి వర్గానికి సహాయం అందిస్తుంది




**ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

రామగుండం ఏప్రిల్ 8, (నిజం న్యూస్)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో..బుధవారం నిర్వహించిన రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో.. రామగుండం ఎమ్మెల్యే పాల్గొని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా.. వికలాంగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని,18 స్కూటీలు,7 ల్యాప్‌టాప్‌లు,1ఆధునిక 5జి మొబైల్,2 టాబ్‌లను పంపిణీ చేశారు.ఈ పరికరాలు వికలాంగులకు స్వయం ఉపాధి అవకాశాలను విస్తరించి,వారి జీవితాల్లో కొత్త ఆశలు నింపుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అలాగే అంగన్వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో 203 మంది అంగన్వాడీ సిబ్బందికి 5 జి,మొబైల్స్‌ను అందజేశారు.ఈ సాంకేతిక పరికరాల ద్వారా..సేవలు వేగవంతంగా, పారదర్శకంగా ప్రజలకు అందుతాయని తెలిపారు.ఇదే కార్యక్రమంలో..స్థానిక 37వ డివిజన్‌కు చెందిన ఒక ఆయా సిబ్బందికి అంగన్వాడీగా పదోన్నతి కల్పించడం ద్వారా వారి సేవలను గుర్తించి ప్రోత్సహించారుఈ సందర్భంగా,ఎమ్మెల్యే మాట్లాడుతూ,ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా..ప్రతి వర్గానికీ సహాయం అందిస్తూ,ముఖ్యంగా వికలాంగులు మరియు మహిళా సిబ్బంది ఆత్మనిర్భరత సాధించేలా చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో.. రామగుండం మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాత పల్లి ఎల్లయ్య, కార్పొరేటర్లు,స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా..రాష్ట్ర స్థాయి అవార్డులు సాధించిన వైద్య బృందానిక అభినందనలు..





**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**రాష్ట్ర స్థాయిలో నాలుగు అవార్డులు సాధించిన పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి**

రామగుండం ఏప్రిల్ 8, (నిజం న్యూస్)ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వైద్య విధాన పరిషత్ అవార్డుల్లో భాగంగా..రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి నాలుగు అవార్డులు సాధించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష జిల్లా ఆసుపత్రి వైద్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.ఈ అవార్డుల్లో భాగంగా సూపరింటెండెంట్,సివిల్ సర్జన్ (అనస్తీషియా విభాగం) డాక్టర్ కే.శ్రీధర్ ప్రథమ అవార్డు అందుకున్నారు.అలాగే 3 వేలకుపైగా ఆరోగ్యశ్రీ కేసులు నిర్వహించి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచినందుకు రెండవ అవార్డు లభించింది.తెలంగాణ డయాగ్నస్టిక్ సేవల్లో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించినందుకు మూడవ అవార్డు అందుకోగా, రేడియాలజీ విభాగం తరపున డాక్టర్ సంధ్యారాణి నాలుగో అవార్డును అందుకున్నారు.

ఈ సందర్భంగా వైద్య బృందం తమకు లభించిన అవార్డులను జిల్లా కలెక్టర్ కి చూపించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ తన చాంబర్‌లో సూపరింటెండెంట్‌ను, వైద్యులను,నర్సింగ్ సిబ్బందిని,పారామెడికల్ సిబ్బందిని,సపోర్టింగ్ మరియు సానిటేషన్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందడం గర్వకారణమని తెలిపారు.ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా నాణ్యమైన వైద్య సేవలను అందిస్తూ..మరిన్ని విజయాలు సాధించాలని వైద్య సిబ్బందిని ప్రోత్సహించారు.ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న ఉచిత, నాణ్యమైన వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# నాడు మెచ్చిన రిజర్వాయర్ నేడు నచ్చకపోవడం విడ్డూరం

**దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి**

**పని లేక ప్రాజెక్టులపై రాజకీయాలు**

**అఖిలపక్ష ముసుగులో బీఆర్ఎస్ దొంగ దీక్షలు**

**మండల నాయకులు సత్య శీలా రెడ్డి, పందెం సుఖేందర్ రెడ్డి,**






ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 08 (నిజం చెపుతాం)గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణ కోసం సర్వేలు చేసి గొల్లపల్లి రిజర్వాయర్ను నిర్మించ తలపెట్టిన గత బిఆర్ఎస్ పార్టీ నేడు రిజర్వాయర్ను నిర్మించోద్దంటూ అమాయకమైన ప్రజలతో ధర్నాలు చేస్తూ తెరచాటు రాజకీయాలు చేస్తుందని గోపాల్పేట ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించారు.నాడు నచ్చినా, మెచ్చిన గొల్లపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్మాణాన్ని అడ్డుకోవడం మీ నీతిమాలిన రాజకీయాలకు నిదర్శనమని వారు విమర్శించారు.బుధవారం ఏదుల మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఉమ్మడి గోపాల్పేట, రేవల్లి ఏదుల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని మాట్లాడారు.

శ్రీశైలం రిజర్వాయర్ లో ఉన్న నీటిని ఎత్తిపోసుకోవడానికి మనకు ఆన్లైన్ రిజర్వాయర్లు అవసరమని గొల్లపల్లి-చీర్కపల్లి గ్రామాల మధ్యన గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మిస్తే సాగునీటికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని గత బిఆర్ఎస్ ప్రభుత్వం 21/10/2016 రోజున సర్వే నిర్వహించిన గత పాలకులు వారికి స్వలాభం చేకూరకపోవడంతో నేడు ప్రాజెక్టుకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని విమర్శించారు.దొంగే దొంగ దొంగ అన్నట్లుందనీ...ఓడిపోయిన మనిషి మారలేదనీ...ఈ దిగజారుడు రాజకీయాలు మానుకోకపోతే తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుందన్నారు.

మాజీ మంత్రి హయాంలో అన్ని పదవులు ఆయనే చేసేవాడనీ అదే క్రమంలో దాదాపుకోట్ల రూపాయల ఖర్చుతో అప్పట్లో ఈ గొల్లపల్లి రిజర్వాయర్ కు సంబంధించిన సర్వే పూర్తి చేయించాడని వారు తెలిపారు.ఆరోజేమో ఎవరు చేయలేదు నేనే చేశాను అని వారికి వారే పొగుడుకున్న మాజీమంత్రి నేడు నేను కాదని నీటి మాలిన మాటలు మాట్లాడుతూ దిగజారుడు రాజకీయం చేస్తున్నాడన్నారు.

ఏదుల రిజర్వాయర్లో భూములు కోల్పోయిన వారికి నాలుగు ఐదు లక్షలు ఇప్పించి అన్ని దొంగ హామీలు ఇచ్చి వారిని మోసం చేశాడన్నారు.ఆరోజున మాజీ మంత్రి చేస్తున్న పనులకు వెనకాల చప్పట్లు కొట్టిన కొంతమంది నేడు మళ్లీ అదే మాజీ మంత్రి అండతో దొంగ దీక్షలు చేయడం విడ్డూరమన్నారుకల్వకుర్తి ఎత్తిపోతలలో మొత్తం 60 ప్రాజెక్టులు ఉండగా మాజీ ముఖ్యమంత్రి వాటిని 40కి కుదించి సర్వే నిర్వహించారు.అందులో 20 ఆన్లైన్ రిజర్వాయర్ల నిర్మించేందుకు అప్పుడు సర్వేలు పూర్తయ్యాయి.20 రిజర్వాయర్లలో 6 రిజర్వాయర్లు వనపర్తి నియోజకవర్గం పరిధిలో ఉన్న ఆయకట్టుకు నీరు అందించేందుకు ఉపయోగపడతాయి.అందులో గొల్లపల్లి రిజర్వాయర్ మొదటిదనీ అప్పట్లో పబ్లిక్ మీటింగ్లలో ఎన్నో మార్లు వారే చెప్పారని వివరించారు.ఇక్కడ గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణం జరుగుతుందని గ్రామాలలో ఉన్న బి ఆర్ ఎస్ నాయకులు 259 సర్వే నెంబర్లు దాదాపు 83 ఎకరాలు దొంగ పట్టాలు చేసుకుని ప్రాజెక్టు నిర్మిస్తే డబ్బులు వచ్చే విధంగా ముందస్తు ప్లాన్ తో మీ బినామీలకు పట్టా చేసిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు.ఇప్పుడు ప్రభుత్వం మారడంతో వారి భూములన్ని ప్రభుత్వం తిరిగి జప్తు చేసింది దానితో అదే మంటతో నేడు దొంగ దీక్షలు నిర్వహిస్తున్నాని వారు తెలిపారు.ఈ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి స్వయంగా తనే వచ్చి ప్రజల అనుమతి లేకుండా ఎటువంటి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టము అని తెలియజేసి తన నిబద్ధత చాటుకున్నారని వారు పేర్కొన్నారు.ఒకవేళ రైతులు కోరుకుంటే భూములు కోల్పోయిన వారికి నచ్చే విధంగా పరిహారం చెల్లించి ఆ రైతులకే సన్మానం చేసి ప్రాజెక్టు నిర్మాణం చేపడతామని స్వయంగా తెలిపారని నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏదుల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సుకేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అన్నదమ్ముడిలా సేవ చేస్తున్న ఎమ్మెల్యే ని పట్టుకొని నానా మాటలు అంటున్నారని పార్టీ కార్యకర్తలను కించపరుస్తున్నారని ఆయన హుందాగా మౌనంగా ఉంటున్నామని మేము చేతగారి వారిని కాదని ఎమ్మెల్యే గారి ఆదేశాల మేరకే మౌనంగా ఉంటున్నామని తెలిపారు.చనిపోయిన వారికి మేఘన అభయాసం ద్వారా 5000 రూపాయలు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకున్న వారికి అన్నలా అక్కాచెల్లెళ్లకు కొత్త బట్టలు తీసుకెళ్తుంటే వారు మంచి మనసుతో దీవిస్తున్నారని అన్నారు.ఆ పార్టీలో ఉన్న దొంగలు వట్టి వెధవలని దొంగ దీక్షలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని మాజీ మంత్రి ఆనాడు సర్వే చేస్తుంటే సన్నాసుల్లా చూస్తూ నిలుచొని చప్పట్లు కొట్టారని అన్నారు.ఏదుల గ్రామ సర్పంచ్ పరుశురాములు మాట్లాడుతూ ఏదుల ప్రాజెక్టు నిర్మించినప్పుడు మా గ్రామ ప్రజల నుండి వ్యతిరేకత రాకుండా వ్యవసాయం చేసుకొని ప్రజలు బాగుపడతారని ఉద్దేశంతో వారిని ఒప్పించి మీరు ఇచ్చిన హామీలను నమ్మి మోసపోయామన్నారు.మల్లన్నసాగర్ లో భూములు కోల్పోయిన వారికి 12 లక్షల రూపాయలు ఇచ్చి మా ప్రాంతంలో భూములు కోల్పోయిన రైతులకు నాలుగైదు లక్షలు ఇచ్చి మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చీర్కపల్లి గ్రామ సర్పంచ్ రవి మాట్లాడుతూ గొల్లపల్లి గ్రామ శివారులో చేస్తున్న దీక్ష అఖిలపక్ష దీక్షనా అని ప్రశ్నించారు.అఖిలపక్ష వేదిక అని దొంగ దీక్ష చేస్తూ ప్రజలను మోసం చేస్తూ ఆ ముసుగులో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు దీక్ష చేస్తున్నారని తెలిపారు.చీర్కపల్లి బి.ఆర్.ఎస్ పార్టీ లీడర్ దొడ్ల రాములు ప్లాటుకు పదివేల రూపాయలు వసూలు చేసి గ్రామంలో ప్లాట్లు ఇచ్చారని సర్వేనెంబర్ 76లో రెండు ఎకరాలు ఆయన బినామీలకు ఇంకా కొంతమందికి దొంగ పట్టాలు చేశాడని అన్నారు.ఈ కార్యక్రమంలో సత్య శీలా రెడ్డి సుఖేందర్ రెడ్డి సత్య రెడ్డి జయపాల్ రెడ్డి పరశురాములు రవి జానకి రాములు వెంకటస్వామి జమ్మి మల్లేష్ వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా బొమ్మన బోయిన వెంకన్న యాదవ్ నియామకం



మహబూబాబాద్ తొర్రూరు ఏప్రిల్ 08(నిజం చెపుతాం)మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రానికి చెందిన బొమ్మనబోయిన వెంకన్న యాదవ్ ను కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శిగా టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలనుసారం జిల్లా డిసిసి అధ్యక్షురాలు భూక్య ఉమా నియమించడం జరిగింది. ఈసందర్భంగా వెంకన్న యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం లభిస్తుందని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ఉన్నత పదవులు రావాలంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని పేర్కొంటూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసినందుకు ప్రతిష్టానం నన్ను గుర్తించి జిల్లా కార్యదర్శిగా నియమించినందుకు నాపై మరింత బాధ్యత పెరిగిందని తెలుపుతూ పార్టీ అభివృద్ధి కోసం నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ పదవి రావడానికి సహకరించిన టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి,స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి, టిపిసిసి అధ్యక్షురాలు అనుమాండ్ల ఝాన్సీ రెడ్డికి, జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉమకి,జిల్లా,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.

# విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్ తొర్రూరు ఏప్రిల్ 08(నిజం చెపుతాం) విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించేంతవరకు సమ్మె కొనసాగిస్తామని టీఎస్ ఎస్పీడీసీఎల్ కంపెనీ చైర్మన్ ధరావత్ సికిందర్ డిమాండ్ చేశారు.విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం డివిజన్ కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట ఆర్టిజన్, ఆన్ మ్యాన్, స్పాట్ బిల్లర్స్, పీస్ రేట్ కార్మికులు సమ్మె నిర్వహించారు.ఈ సందర్భంగా సికిందర్ మాట్లాడుతూ...ట్రాన్స్కో, జెన్కో, డిస్కంలలో దాదాపు 20 వేల మంది ఆర్టిజన్స్ ఏడేళ్లుగా పని చేస్తున్నారని, అంతకుముందు ఈ కార్మికులందరూ 20 ఏళ్లు కాంట్రాక్టు పద్ధతిలోనే విద్యుత్ సంస్థల్లో పని చేశారని గుర్తు చేశారు. అన్ మ్యాన్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, జీవో నెంబర్ 11 ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాబట్టి కార్మికుల విద్యార్హతల ఆధారంగా జేఎల్ఎం, జూనియర్ అసిస్టెంట్, సబ్ ఇంజినీర్, ఆఫీస్ సబార్డినేట్ గా కన్వర్షన్ చేయాలని కోరారు. విద్యుత్ శాఖలో ఒకే సంస్థలో ఒకే సర్వీస్ రూల్ అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు డివిజన్ చైర్మన్ పసుపులేటి మధు, కన్వీనర్ బంధారపు శ్రీనివాస్,కో చైర్మన్ పి నాగరాజు,కో కన్వీనర్ రమేష్,నాయకులు ప్రకాష్ ఖాజాబీ, జ్యోతి, స్వప్న, ఉపేందర్ సునీల్ సత్తార్ బాషా,హరిప్రసాద్, బంధు శ్రీను, రామకృష్ణ, సందీప్, అశోక్, పుల్లయ్య, మధు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.




# చమురు-ప్రపంచ ఆర్థిక వ్యవస్థ

అమెరికా-ఇజ్రాయిల్ చేస్తున్న బాంబు దాడులకు ప్రతిస్పందనగా ఇరాన్ హార్ముజ్ జలసంధిని మూసివేసింది. దాంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అల్లకల్లోలమైపోతోంది. అమెరికన్ డాలర్ల లెక్కలో ముడిచమురు ధరలు పెరిగిపోయాయి. దాని వెనువెంటనే ఇతర దేశాల కరెన్సీల, ముఖ్యంగా ఆసియా దేశాల కరెన్సీల విలువలు పడిపోవడం మొదలైంది. దీని ఫలితంగా సంపన్న పెట్టుబడిదారీ దేశాలలో కన్నా ఎక్కువ మోతాదులో మూడవ ప్రపంచ దేశాలలో ద్రవ్యోల్బణం పెరిగిపోతోంది. ఇలా ద్రవ్యోల్బణం పెరిగిపోవడం వలన ప్రజల కొనుగోలు శక్తి హరించుకుపోతోంది. అందువలన ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఆర్థికమాంద్య ప్రమాదాన్ని ఎదుర్కొంటోంది. ఈ ఆర్థిక మాంద్యం కూడా సంపన్న పెట్టుబడిదారీ దేశాలలో కన్నా ఎక్కువ స్థాయిలో మూడవ ప్రపంచ దేశాలలో నెలకొంటోంది. చమురుకు కొరత ఏర్పడినందువలన ఎరువుల ఉత్పత్తి తగ్గిపోయింది. దాంతో ఆ ఎరువుల కొరత ఏర్పడింది. దాని ఫలితంగా ఆహారధాన్యాల ఉత్పత్తి దెబ్బ తింటోంది. ముఖ్యంగా మూడవ ప్రపంచ దేశాలలో దుర్భర పరిస్థితుల మధ్య శ్రామిక ప్రజానీకం చిక్కుకుపోతున్నారు.కనుచూపు మేరలో ఈ సంక్షోభానికి ముగింపు కనిపించడం లేదు. ఈ సంక్షోభానికి దారి తీసిన చట్టవిరుద్ధమైన, అనైతికమైన యుద్ధానికి ముగింపు కానరాకపోవడమే దీనికి కారణం. స్వతంత్ర దేశాల సార్వభౌమాధికారాన్ని దెబ్బ తీసేలా రెండు 'పోకిరీ' దేశాలు-అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న నిర్వాకం ఇది.ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో చమురు చాలా చిన్న భాగం. కాని ఆ చమురు ధరల పెరుగుదల ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఇంత స్థాయిలో అవాంతరాలు కల్పించడం అసంగతంగా కనిపిస్తుంది. నిజానికి ప్రపంచ స్థూల ఉత్పత్తిలో ముడి చమురు విలువ 3 శాతం కన్నా తక్కువే. 2023లో అది కేవలం 2.3 శాతంగా మాత్రమే ఉంది. అయితే తక్కిన ముడి పదార్థాలకన్నా ముడి చమురు చాలా ముఖ్యమైనది. ఇతర ముడి పదార్థాల విలువ కూడా ప్రపంచ స్థూల ఉత్పత్తిలో చాలా చిన్న భాగం మాత్రమే. సామ్రాజ్యవాద విస్తరణ, ఆక్రమణ యత్నాలకు ప్రధాన కారణం ముడిపదార్థాల మీద అదుపు సంపాదించడమేనని మార్క్సిస్టు సిద్ధాంతాలు చెప్పడాన్ని చాలా మంది ఇతర రచయితలు ఈ కారణంగానే ప్రశ్నిస్తుంటారు కూడా.'సామ్రాజ్యవాద యుగం' అన్న తన గ్రంథంలో హారీ మెగ్డాఫ్ ఈ ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ముడి పదార్థాల విలువ చాలా తక్కువే అయినప్పటికీ, సరుకుల ఉత్పత్తి గాని, ఉత్పత్తి అనంతరం జరిగే మారకం, ఇతర లావాదేవీలు కాని ఈ ముడి సరుకులు లేకుండా జరగలేవు. అందుచేత ముడిసరుకుల విలువ తక్కువగా ఉండడం బట్టి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో వాటి ప్రాముఖ్యత ఎంతమాత్రమూ తగ్గదు. మరోలా చెప్పాలంటే, ముడి సరుకుల మారకపు విలువను ఉత్పత్తి అయిన సరుకుల మారకపు విలువతో పోల్చినప్పుడు చాలా తగ్గించివేసినప్పటికీ, (నిజానికి వాటి మారకపు విలువ తగ్గిపోవడం కూడా సామ్రాజ్యవాదం పుణ్యమే.) వాటి ఉపయోగపు విలువకు మాత్రం అత్యంత ప్రాధాన్యత ఉంప్రస్తుత పరిణామాలు ఈ విషయాన్నే బలపరుస్తున్నాయి. ప్రపంచ చమురు ఉత్పత్తుల్లో-ముడి చమురు మాత్రమే కాక దాని నుంచి వచ్చే వివిధ ఉత్పత్తులన్నీ కలుపుకుని-20 శాతం మాత్రమే హార్ముజ్ జల సంధి ద్వారా రవాణా అవుతుంది. అంటే సుమారుగా అది ప్రపంచ జిడిపి లో కేవలం 0.6 శాతం మాత్రమే. మొత్తం ప్రపంచ జిడిపి లో కేవలం 0.6 శాతం రవాణా అవడానికి ఆటంకం ఏర్పడినంత మాత్రాన ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఇంత పెద్ద స్థాయిలో సంక్షోభం తలెత్తిందంటే చమురు వంటి ముడిసరుకు ఎటువంటి కీలక పాత్ర పోషిస్తోందో బోధపడుతోంది.ఇంత కీలకమైన పాత్ర పోషించగలగడానికి కారణం చమురు విశ్వవ్యాప్త మధ్యంతర స్థానంలో ఉండడమే. అన్ని రంగాలకూ చమురు అవసరమే. అటువంటి చమురు మొత్తం జిడిపి లో చాలా తక్కువ శాతం ఉండడం వలన అది ఎక్కువ ఇబ్బందులను సృష్టించగలిగే అవకాశం ఎక్కువగా ఉంది. దాని ధర పెరగడం వలన కలిగే ద్రవ్యోల్బణ ప్రభావం అంత తీవ్రంగా ఉంటుంది. చమురు వివిధ దొంతరల ఉత్పత్తి క్రమం ద్వారా అంతిమంగా వినిమయ ఉత్పత్తుల రూపంలో మార్కెట్లో ప్రవేశిస్తుంది. ఆ ఉత్పత్తుల విలువ చాలా ఎక్కువగా ఉంటుంది. ప్రతీ దొంతర వద్దా ధర పెరుగుతూ వుంటుంది. ఇది పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ స్వభావం. ఈ దొంతరలకన్నింటికీ అట్టడుగున ఉన్న ముడి చమురు ధర పెరిగితే ఆ పై అన్ని దొంతరలలోనూ దాని ప్రకంపనలు అంతిమ ఉత్పత్తుల ధరల మీద ప్రభావాన్ని చూపిస్తాయి.తక్కువ దొంతరలలో ఉత్పత్తి క్రమం ఉన్నప్పుడు ముడి చమురు ధరలో 10 శాతం పెరుగుదల ఉంటే కలిగే ప్రభావం తక్కువగా ఉంటుంది. అదే ఉత్పత్తి క్రమంలో దొంతరలు ఎక్కువగా ఉంటే అదే 10 శాతం పెరుగుదల ఎక్కువ ప్రభావాన్ని కలిగిస్తుంది. అందుచేత చమురు వంటి సార్వత్రిక మాధ్యమంగా ఉండే ముడిసరుకు ధరలో పెరుగుదల కలిగించే ద్రవ్యోల్బణ ప్రభావం బహు దొంతరల ఉత్పత్తి క్రమం ఉన్న వ్యవస్థలో ఎక్కువగా ఉంటుందిముడిచమురు ధరలో వచ్చే మార్పు ఆర్థిక వ్యవస్థ మీద ఇంతటి తీవ్ర ప్రభావాన్ని కలిగించగలదు కనుకనే ప్రపంచంలో ప్రధాన కరెన్సీ అయిన డాలర్తో పోల్చినప్పుడు దాని విలువను నిలకడగా కొనసాగించడం ప్రపంచ పెట్టుబ డిదారీ ఆర్థిక వ్యవస్థకు అంత అవసరం. ఒకప్పుడు అన్ని కరెన్సీల విలువలనూ బంగారం విలువ ప్రమాణంతో పోల్చి నిర్ధారించేవారు. ఇప్పుడు ఆ బంగారం ప్రమాణాన్ని అమలు చేయడం లేదు. ప్రపంచం యావత్తూ డాలర్ ప్రాధాన్యత కలిగివున్నా, దానికి కూడా బంగారం ప్రమాణం లేదు.ఇప్పుడు పైకి చెప్పకపోయినా, డాలర్ విలువ ముడిచమురు విలువతో ముడిపడిపోయి వుంది. దానర్థం ఒకానొక రేటు దగ్గర ముడిచమురు రేటు డాలర్లలో ఖరారైపోయి వుందని కాదు. కాని ముడి చమురు ధర డాలర్ల రూపంలో ఎప్పుడైనా పెరిగితే ఆ పెరుగుదల అదే విధంగా ఎక్కువ కాలం కొనసాగుతుందన్న అంచనా తలెత్తకుండా పెట్టుబడిదారీ ప్రపంచం అన్ని ప్రయత్నాలూ చేస్తుంది. విశ్వవ్యాప్త మాధ్యమంగా ఉన్న ముడిచమురు ధర డాలర్లలో అదే పనిగా పెరిగిపోకుండా స్థిరంగా ఒకే ధర దగ్గర కొనసాగడం డాలర్ ఆధిపత్యం స్థిరంగా కొనసాగడానికి అత్యంత ఆవశ్యమైన విషయం. ఇప్పుడు మనకి బంగారం ప్రమాణంగా లేకపోవచ్చు. కాని ఒక విధంగా చమురు-డాలర్ ప్రమాణం ఉనికిలో ఉంది.ఈ ప్రమాణం ఇలాగే కొనసాగాలంటే చమురు ధరను డాలర్ల లెక్కలో నిలకడగా కొనసాగించడం చాలా అవసరం. ఈ ప్రమాణాన్ని కొనసాగించాల్సిన అగత్యం వెనుక మరో కారణం కూడా ఉంది.గత కొన్ని దశాబ్దాలుగా అమెరికా వాణిజ్య చెల్లింపుల్లో భారీ లోటు కొనసాగుతూనే వుంది. ఆ లోటును భర్తీ చేయడానికి అమెరికా డాలర్లను ముద్రించి విడుదల చేస్తోంది. ఆ డాలర్లను స్వీకరించడానికి, వాటి విలువను అంగీకరించడానికి ప్రపంచం కూడా సుముఖంగానే ఉంది. అందుచేత ఇప్పుడు ప్రపంచం అంతా డాలర్లు ఎక్కడబడితే అక్కడ ఉన్నాయి. ఈ పరిస్థితిలో డాలర్ ప్రమాణం ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి దాపురిస్తే మొత్తం పెట్టుబడిదారీ ప్రపంచ స్థిరత్వమే ప్రమాదంలో పడుతుంది. అందుచేత చమురు-డాలర్ ప్రమాణాన్ని నిలబెట్టుకోవడం మరింత కీలకంగా మారింది. అలా నిలబెట్టుకోడానికే చమురును ఉత్పత్తి చేసే దేశాల మీద రాజకీయ ఆధిపత్యాన్ని చెలాయించడానికి అమెరికా పూనుకుంటోంది.అనేక గల్ఫ్ దేశాల్లో ఇప్పటికే అమెరికా అటువంటి ఆధిపత్యాన్ని కలిగి వుంది. ఇరాన్ను, వెనిజులాను కూడా తన పెత్తనం కిందకు తెచ్చుకుని సంపూర్ణ ఆధిపత్యం సాధించాలని అమెరికా ప్రయత్నిస్తోంది. వెనిజులా విషయంలో కొంతవరకు అమెరికా కోరుకున్నది నెరవేరే సూచనలు కనిపిస్తున్నా, ఇరాన్ విషయం మాత్రం వేరేగా ఉంది. ఇరాన్లో ప్రభుత్వాన్ని గద్దె దించేసి తన తొత్తు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలనన్న ధీమాతో అమెరికా ఇరాన్ మీద దాడికి దిగింది. అయతుల్లా ఆలీ ఖమేనీతో సహా ఇరాన్ ఉన్నతాధికారులను అంతం చేసి...ఇరాన్ను తన చెప్పుచేతల్లోకి తెచ్చుకోవాలని, అందుకు ఇజ్రాయిల్ను వాడుకోవాలని అమెరికా చూసింది. తన డాలర్ సర్వాధిపత్యాన్ని మరింత బలపరుచుకోవాలన్న ఉద్దేశంతో అమెరికా చేసిన ఈ ప్రయత్నం వాస్తవానికి ఆ డాలర్ ఆధిపత్య స్థానాన్నే బలహీనపరిచే దిశగా పరిణమించింది.ఇరాన్ విషయంలో అమెరికా వేసిన లెక్కలు తప్పాయి. దాంతో ఇరాన్ మీద ఆధిపత్యం సాధించడం మాట అటుంచి, డాలర్ స్థిరత్వమే ప్రమాదంలో పడింది. దాని పర్యవసానంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ప్రమాదంలో పడింది. సామాన్య ప్రజానీకాన్ని తీవ్ర దారిద్ర్యంలోకి నెడుతున్న ఈ పరిస్థితులు ఆ ప్రజానీకంలో పెల్లుబుకుతున్న ఆగ్రహానికి కారణమౌతున్నాయి. ఈ ఆగ్రహం ఆ ప్రజానీకాన్ని ఈ పెట్టుబడిదారీ వ్యవస్థకే వ్యతిరేకంగా నిలబెట్టేంత తీవ్ర స్థాయిలో ఉంది.